ప్రజాశక్తి

ఆదివారం 6 నవంబర్ 2022 8 పేజీలు





గుంటూరు పల్నాడు

ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయండి

పోస్టర్ ఆవిష్కరణలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

వార్త మెయిన్‌లో

కెజిబివిలో దారిమళ్లిన సరుకులు

- సిబ్బంది ఫోన్ సంభాషణలు సోషల్ మీడియాలో వైరల్
- నాణ్యతలేని భోజనంతో విద్యార్థినుల ఆవేదన
- విచారణకు పల్నాడు డిఇఒ ఎం వెంకటప్పయ్య ఆదేశాలు

2లో

రైస్ మిల్లుల్లో ఆగని రీ సైక్లింగ్



యడ్లపాడు మండలం సొలసలో స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం

- రేషన్ వాహనాల నుంచి సొమ్ములే
- బియ్యం బదులు కిలోకు రూ.7 చొప్పున పంపిణీ
- నిద్రావస్థలో పౌరసరఫరాల యంత్రాంగం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఇంటింటికి నాణ్యమైన బియ్యం పంపిణికి వాహనాలు ఏర్పాటు చేసినా అక్రమాలు యథేశ్చగా సాగిపోతున్నాయి. డీలర్లకు కమిషన్ ఇస్తూనే వాహనాలకు నెలకు రూ.21వేలు చెల్లిస్తున్నా వినియోగదారులకు అందాల్సిన బియ్యం స్థానంలో కిలో రూ.7 చొప్పున నగదు మాత్రమే చెల్లిస్తున్నారు. వాహనదారులు పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యారు. పౌరసరఫరాల శాఖ అధికారులు మామూళ్లమత్తులో ఉండి బియ్యం దారిమళ్లుతున్నా పట్టించుకునే పరిస్థితిలో లేరు. గతంలో డీలర్ల నుంచి బియ్యం బస్తాలు తీసుకుని వస్తున్న వాహనదారులు ఇప్పుడు కేవలం ఐదారు బస్తాలను మాత్రమే తీసుకుని వెళ్తున్నారు. కొద్ది మందికి బియ్యం ఇచ్చి ఎక్కువ మందికి బియ్యం బదులు నగదు ఇస్తున్నారు. ఇలా వినియోగదారులకు అలవాటు చేస్తున్నారు. వినియోగదారులకు ఇవ్వాల్సిన బియ్యంను రైస్ మిల్లులకు తరలించి కిలోకు రూ.10 నుంచి రూ.14 వరకు విక్రయించుకుంటున్నారు. ఈ తంతు గత కొన్నినెలలుగా బాగా ఊపందుకుంది. దీంతో గుంటూరు, పల్నాడు జిల్లాలోని పలు ప్రాంతాల్లో విజిలెన్సు అధికారులు నిత్యం ఎదో ప్రదేశంలో రేషన్ బియ్యం అక్రమ నిల్వలను స్వాధీనం చేసుకుంటున్నారు. రైస్ మిల్లుల వారు వీటిని రీసైక్లింగ్ చేసి సాధారణ బియ్యంలో కలుపుతున్నారు. మార్కెట్‌లో బియ్యం ధరలు భారీగా పెరగడం వల్ల రేషన్ బియ్యంకు మిల్లర్ల వద్ద బాగా డిమాండ్ పెరిగిందని డీలర్లు చెబుతున్నారు. డీలర్ల పంపిణీ చేసిన సమయంలో అక్రమాలు జరిగాయని చెప్పి ఇంటింటికి పంపిణీ నిమిత్తం వాహనాలను ఏర్పాటు చేసినా ఇప్పుడు ఈ అక్రమాలు మరింత పెరిగాయని విమర్శలు వస్తున్నారు. పౌరసరఫరాల శాఖ అధికారులు అటు డీలర్ల నుంచి ఇటు వాహనదారుల నుంచి నెలవారీ మామూళ్ల తీసుకుంటూ పంపిణీ

2 లో



ఇప్పటంలో పర్యటిస్తున్న పి మధు, పాశం రామారావు తదితరులు

ఇళ్లు కూల్చివేయడం దుర్మార్గం

రాజకీయ దురుద్దేశంతో ఇలాంటి చర్యలు తగవు

ఇప్పటంలో బాధితులను పరామర్శించిన సిపిఎం నాయకులు

ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలి : పార్టీ రాష్ట్ర కమిటీ

వార్తలు మెయిన్‌లో



ఇప్పటంలో పవన్ కళ్యాణ్

ఎన్‌కౌంటర్ చేసినా భయపడను

ఇప్పటం పర్యటనలో పవన్ కళ్యాణ్ - బాధితుల ఇళ్లకు వెళ్లి పరామర్శ

రైస్ మిల్లుల్లో ఆగని రీ సైక్లింగ్

(మొదటి పేజీ తరువాయి)

తీరును ఎక్కడా పట్టించుకోవడం లేదు.

వాహనాల నిర్వహాకులే బియ్యంకు బదులు నగదు ఇస్తున్నారని తెలిసినా ఒక్క వాహనాన్ని కూడా తనిఖీ చేసి అక్రమాలను గుర్తించిన పరిస్థితిలేదు. . బియ్యం పంపిణీ చేసినట్టు ఈ పోస్ మిషన్‌లో బయోమెట్రిక్ తీసుకుని అన్ని వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారు. తరువాత కార్డుదారులకు బియ్యం ఇవ్వకుండా కిలో రూ.6 నుంచి రూ.7వరకు లెక్కకట్టి సొమ్ము ఇస్తున్నారు. రాజకీయ అండదండలతో పెట్రోగిపోతున్న రేషన్ మాఫియా సభ్యులు గత ప్రభుత్వ హయంలో మాదిరిగానే ఇప్పుడు కూడా డీలర్లు, వాహనదారులు, వినియోగదారుల నుంచి బియ్యం సేకరించి వీటిని రైస్ మిల్లులకు తరలిస్తున్నారు. వీటిని పాలిష్ పట్టి సోనా మసూరి, బిపిటీ రకాల బియ్యంలో కలిపి కొంతమంది మిల్లర్లు కిలో రూ.40 నుంచి రూ.50 వరకు విక్రయిస్తున్నారు. ఇటీవల పల్నాడు జిల్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో భారీగా రేషన్ బియ్యంను విజిలెన్సు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తాజాగా నర్సరావుపేటలో భారీగా బియ్యం స్వాధీనం చేసుకున్న ఘటన రాజకీయ దుమారం రేపింది. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హస్తం ఉందంటూ టిడిపి ఇన్‌ఛార్జి చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో పలువురు జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. శుక్రవారం పల్నాడు జిల్లా యడ్లపాడు మండలంలోని కొత్త సొలస గ్రామంలో లో ఒక డీలరు వద్ద 155 బస్తాల రేషన్ బియ్యంను విజిలెన్సు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. డీలరు బియ్యాన్ని అక్రమంగా సేకరించి రైస్ మిల్లులకు విక్రయిస్తున్నట్టు గుర్తించారు. వాహనదారుల వద్ద కొనుగోలు చేసిన రేషన్ బియ్యంను కొంతమంది వ్యాపారులు ఇతర రాష్ట్రాలకు,దేశాలకు కాకినాడ, కృష్ణపట్నం పోర్టు నుంచి ఈ బియ్యం ఎగుమతి అవుతున్నాయి. సన్నబియ్యం పేరుతో శుభ్రపరిచిన బియ్యం ఇచ్చినా తాము అన్నం వండుకుని తినలేకపోతున్నామని పలువురు వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో పండించిన ధాన్యంను ఇతర ప్రాంతాలకు పంపి ఇతర జిల్లాల్లో పండించిన 1001, స్వర్ణరకం బియ్యంను రేషన్ బియ్యంగా ఇవ్వడం వల్ల వీటిని వండుకుని తినలేకపోతున్నారు. కొంత మంది వినియోగదారులు మాత్రం రేషన్ బియ్యం తీసుకుని సోనా మసూరి బియ్యంతో కలిపి వండుకుంటున్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రమేష్ ఆస్పత్రి వైద్యులు

మహిళకు అరుదైన శస్త్ర చికిత్స

ఫలించిన రమేష్ ఆస్పత్రి వైద్యుల కృషి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సైటస్ ఇన్వర్‌సెస్ అనే చాలా అరుదైన వ్యాధితో బాధపడుతున్న 31ఏళ్ల మహిళకు గుంటూరు రమేష్ ఆస్పత్రిలో శస్త్ర చికిత్స చేశారు. పసరుతిత్తుకు సంబంధించిన ఈ సమస్యతో బాధపడుతున్న ఆమె గుండె లోపల రంధ్రం కూడా ఉంది. ఈ సందర్భంగా డాక్టర్ బడిపాటి రాజు మాట్లాడుతూ పేషెంట్ తీవ్ర కడుపునొప్పితో రమేష్ ఆస్పత్రికి రాగా స్కాన్ చేసి చూడగా పసరతిత్తు, కామన్ బైల్ డక్టులో రాళ్లుఏర్పడటం చాలా కష్టంమారిందన్నారు. తొలుత ఆమెకు కామెర్లును తగ్గించడానికి డాక్టర్ లోకేష్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు ఆధ్వర్యంలో స్టంట్ అమర్చి తరువాత బడిపాటి రాజు ఆధ్వర్యంలో వైద్య బృందం ఎటువంటి కోత,కుట్లు లేకుండా పూర్తి లాప్రోస్కోపి పద్ధతి ద్వారా సిబిడి ఇరుక్కున రాళ్లు తొలగించి అలాగే రాళ్ళు, చీముతో నిండి గల్బాడర్ తీసివేశారు. ఈ పేపెంట్ ఒకే రోజులోనే పూర్తిగా కోల్కోని తన పని తను చేసుకోవడం ఈ పేషె ంట్‌ను డిశ్చార్జిచేశామని ఆస్పత్రి డిప్యూటీ డైరక్టర్ రాయపాటి మమత తెలిపారు. చాలా తక్కువ ఖర్చుతో గుంటూరు రమేష్ ఆస్పత్రి శస్త్ర చికిత్స విజయవంతం పూర్తిగా చేశామన్నారు. ఆస్పత్రి వైద్యులు డాక్టర్ లోకేష్, డాక్టర్ రమేష్‌రెడ్డి, భార్గవి, కార్తీక్ తదితర వైద్య బృందం పాల్గొన్నారు.

కక్ష సాధింపునకు పరాకాష్ట

ప్రతిపక్ష పార్టీల విషయంలో వైసిపి నేతలు వ్యవహరిస్తున్న కక్ష సాధింపు తీసుకుంటున్న పలు చర్యలు ప్రభుత్వంపై వ్యతిరేకతను పెంచుతున్నాయి.

గతంలో టిడిపి అధినేత చంద్రబాబు నివాసంపై దాడికి యత్నం, టిడిపి కార్యాలయంపై దాడి, విధ్వంసం వంటి ఘటనలు తీవ్ర వివాదస్పదం అయ్యాయి. టిడిపికి సానుభూతిని పెంచాయి.

మూడు రాజధానుల పేరుతో అమరావతి అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం జనసేనకు పట్టున్న ఇప్పటం గ్రామం విషయంలో వ్యవహరించిన తీరు సర్వత్రా విమర్శలకు దారితీసింది. ఆర్‌టిసి బస్సు సౌకర్యం లేని గ్రామంలో 120 అడుగుల రోడ్డు నిర్మాణం అవసరమా అని ఇప్పటం గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు రూ.లక్షల వ్యయంతో నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేతతో పాలకులు సాధించింది ఏమిటన్నదీ ప్రశ్నార్థకంగా మారింది. ప్రధానంగా మార్చి 14న ఇప్పటం గ్రామంలో జరిగిన జనసేన సభకు భూములు ఇచ్చిన కారణంగానే ఈ గ్రామంపై కక్షకట్టి రోడ్డు విస్తరణ పేరుతో గ్రామంలో ఇళ్ల తొలగింపు చర్యలు చేపట్టారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో రాజధాని వెళ్లేందుకు ఉన్న ఇరుకు రహదారుల గురించి పట్టించుకోక పోవడాన్ని ప్రజలు నిలదీస్తున్నారు. ప్రధానంగా ఉండవల్లి, పెనుమాక, కృష్ణాయపాలెం గ్రామాల వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్నా గత మూడున్నర ఏళ్లకాలంలో ఎవ్వరూ పట్టించుకోలేదని జనసేన నాయకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటంలో జరిగిన ఇళ్ల కూల్చివేత నేపథ్యంలో పవన్‌కల్యాణ్ పర్యటన రాష్ట్ర వ్యాప్త చర్చకు దారితీసింది. పవన్ కల్యాణ్ ఇప్పటం వెళ్లకుండా అడ్డుకోవాలని పోలీసులు విఫలయత్నం చేశారు. మంగళగిరి కార్యాలయం వెలుపల ఆయన అడ్డుకున్నారు. దీంతో ఆయన ఆవేశంతో ఊగిపోయారు. సినీఫక్కీలో రోడ్డుపై నడుచుకుంటూ ఇప్పటం వైపు వెళ్లారు. కొట్టుకుంటే కొట్టుకోండి... తిట్టుకుంటే తిట్టండి... అరెస్టు చేసినా సిద్ధమే...ఎన్‌కౌంటర్‌కు కూడా భయపడను అంటూ వేగంగా నడుచుకుంటూ వెళ్తుంటే ఆయన్ను బతిమలాడటం పోలీసు అధికారుల వంతు అయింది.

వీక్షణం

చివరికి ఆయన్ను వాహనం ఎక్కించడానికి అధికారుల నానా తంటాలు పడ్డారు. గ్రామంలో జాతీయనాయకుల విగ్రహాలను తొలగించి వైఎస్సార్ విగ్రహాలకు కంచె వేసి పోలీసు పహార ఏర్పాటు చేయడంపై పవన్ కల్యాణ్ వ్యంగాస్త్రాలు సంధించారు. అలాగే ఇప్పటం గ్రామంలో ప్రభుత్వ చర్యలను సిపిఎం, సిపిఐ నేతలు తీవ్రంగా ఖండించారు. సిపిఎం సీనియర్ నాయకులు పి.మధు ఇప్పటం గ్రామాన్ని సందర్శించి ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. రాజకీయ దురుద్దేశంతోనే ఇప్పటం గ్రామంలో రైతుల ఇళ్లను కూల్చివేశారని మధు విమర్శించారు. ఇప్పటం ఘటనను టిడిపి తీవ్రంగా తప్పుపట్టింది. అయితే గతంలో టిడిపి ప్రభుత్వ హయంలో కూడా ఇదే రీతిలో కక్ష సాధింపు చర్యలు జరిగాయని, ఇప్పుడు అదే రీతిలో వైసిపి ప్రభుత్వం, నాయకులు కూడా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు.

ఎవిడి శర్మ

కెజిబివిలో దారిమళ్లిన సరుకులు

సిబ్బంది ఫోన్ సంభాషణలు సోషల్ మీడియాలో వైరల్

నాణ్యతలేని భోజనంతో విద్యార్థినుల ఆవేదన

విచారణకు పల్నాడు డిఇఒ ఎం వెంకటప్పయ్య ఆదేశాలు



ప్రిన్సిపాల్ జ్యోతిని విచారిస్తున్న ఎంఈఓ బాబురెడ్డి

ప్రజాశక్తి-ఈపూరు : మండల కేంద్రమైన ఈపూరు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినీలకు వడ్డించే వంట సరుకులు బయటకు తరలించే విషయంలో అక్కడ పనిచేస్తున్న వంట సిబ్బంది ఫోన్లో మాట్లాడుకున్న సంభాషణలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. స్థానికుల నుండి జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో పల్నాడు జిల్లా డిఇఒ ఎం వెంకటప్పయ్య ఎంఇఒ కె బాబు రెడ్డిని విచారణకు ఆదేశించారు. ఈ క్రమంలో శనివారం కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాల ప్రిన్సిపల్ పప్పుల జ్యోతిని విచారించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి భోజనం, కూరలు పట్ల అసంతప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం పిల్లలకు మధ్యాహ్న భోజనం ఎందుకు పెట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారు మెనూ ప్రకారం అందించాల్సిన మధ్యాహ్న భోజనాన్ని సక్రమంగా అందించడం లేదని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల బోధనేతర సిబ్బందిని విడివిడిగా విచారించారు. అనంతరం ఎంఇఒ బాబురెడ్డి మాట్లాడుతు ప్రిన్సిపల్ సిబ్బందిలో కొందరిని ప్రోత్సహిస్తూ, కొందరిని వేధిస్తున్నట్లు ఫిర్యాదులు అందాయన్నారు. విద్యార్థినీలకు ఉపయోగించాల్సిన సరుకుల తరలింపు చాలా కాలంగా జరుగుతుందని విచారణలో తెలిసిందన్నారు. నలుగురు సిబ్బందిలో ముగ్గురు సరుకులు పంచుకున్నట్లు, ఒకరు తీసుకోలేదని తెలిపారని ఎంఇఒ చెప్పారు. విచారణ అనంతరం నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు.

టిడిపి నిరసన : కేజీబీవీలో విద్యార్థినులకు అందించే వంట సరుకులను కాజేసిన సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు టిడిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఓ ప్రజాప్రతినిధికి చెందిన కుటుంబ సభ్యులు సరుకుల తరలింపులో ఉండటం హేయమైన చర్య అన్నారు . బాధ్యులైన వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ సిహెచ్ విజయ్ జ్యోతి కుమారి కి ఫిర్యాదు పత్రం అందజేశారు.



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, జేసీ తదితరులు

ఉద్యోగుల స్పందనకు 29 ఫిర్యాదులు

ప్రజాశక్తి-గుంటూరు : వివిధ శాఖల ఉద్యోగుల నుండి అందిన ఫిర్యాదులను సంబంధిత కార్యాలయాలకు పంపడం జరుగుతుందని, వాటిని పరిశీలించి నిబంధనల మేరకు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం కలక్టరేట్‌లో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై జరిగిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, జేసీ జి.రాజకుమారి, డిఆర్ఓ కె.చంద్రశేఖర్‌రావులతో కలసి ఉద్యోగుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి 21 మంది ప్రభుత్వ ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు 08 మంది, మొత్తం 29 మంది ఉద్యోగుల నుండి ఫిర్యాదులు అందాయి. అనంతరం గత నెలలో వచ్చిన 55 ఫిర్యాదులలో 35 పరిష్కరించినట్లు, 20 పరిష్కరించాల్సి వుందని తెలియజేశారు. కార్యక్రమంలో డీఆర్డీఏ, డ్వామా పీడీలు హరిహరనాథ్, యుగంధర్ కుమార్, డిఈఓ శైలజ, డిఎస్ఓ పద్మశ్రీ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు, డియంఅండ్ హెచ్‌ఓ డాక్టర్ సుమయాఖాన్, మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖాధికారిణి మనోరంజని, పాల్గొన్నారు.

ప్రాజెక్టులకు భూసేకరణ వేగవంతం : జెసి



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ

ప్రజాశక్తి-గుంటూరు : జిల్లాలో జాతీయ, రాష్ట్ర రహదారులు, రైల్వే లైన్లు, ఇరిగేషన్ కెనాల్స్ ఏర్పాటుకు, విస్తరణకు అవసరమైన భూములు సేకరించి సంబంధిత శాఖలకు వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి అధికారులను ఆదేశించారు. శనివారం కలక్టరేట్‌లో జెసి రాజ కుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలిశర్మ, డిఆర్ఓ కే.చంద్రశేఖరరావుతో కలిసి జిల్లాలో వివిధ జాతీయ, రాష్ట్ర ప్రాజెక్టులకు భూ సేకరణపై అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా జేసీ మాట్లాడుతూ గుంటూరు- తెనాలి డబ్లింగ్ పనులకు, విజయవాడ-గూడూరు మూడవ లైనుకు, గుంటూరు-గుంతకల్లు రైల్వేలైన్‌కు అవసరమైన భూముల సేకరణ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. గుంటూరు ఛానల్ విస్తరణకు సంబంధించి వట్టిచెరుకూరు మండలంలోని గ్రామాల్లో భూసేకరణకు వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు. గుంటూరు- నరసరావుపేట బైపాస్ రహదారికి ఫిరంగిపురం వద్ద, మంగళగిరి-గొల్లపూడి మధ్య ఏర్పాటు చేస్తున్న జాతీయ రహదారికి, పొన్నూరు-చీరాల, నారాకోడూరు- నిజాంపట్నం హార్బర్ రోడ్డుకు జిల్లాలో అవసరమైన ప్రాంతాల్లో భూసేకరణ ప్రక్రియ వెంటనే ప్రారంభించా లన్నారు.

వాలంటీర్ల పోస్టులకు ముగిసిన ఇంటర్యూలు

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని వార్డు వాలంటీర్ల పోస్టుల ఖాళీలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జిఎంసి డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, టి.వెంకటకృష్ణయ్య ఇంటర్యూలు నిర్వహించారు. 209 మంది దరఖాస్తు చేసుకున్నారని, వారిలో కొందరికి సరైన ధ్రువ పత్రాలు లేనందున తిరస్కరించామని కమిషనర్ తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తుల పరిశీలన అనంతరం 169 మందిని అర్హులుగా ప్రకటించగా వారిలో 89 మంది ఇంటర్యూకి హాజరయ్యారని తెలిపారు. వాలంటీర్లుగా ఎంపికైన వారి ఫోన్‌కి మెసేజ్ వస్తుందని, వారు ఈనెల 9 నుండి విధుల్లో చేరాలని తెలిపారు.

ఏపీ ఎన్‌జిఒ నగర కార్యవర్గం ఏకగ్రీవం

ప్రజాశక్తి-గుంటూరు : ఎపి ఎన్‌జిఒ నగర అధ్యక్షులుగా ఎస్‌పిఎస్ సూరి ఎన్నికయ్యారు. అసోసియేషన్, గుంటూరు నగర కార్యవర్గ ఎన్నికలు శనివారం నిర్వహించారు. 14 పోస్టులకు సింగిల్ నామినేషన్ దాఖలు అయ్యాయి. అలాగే నాలుగు డిఇసి మెంబర్లకు కూడా సింగిల్ నామినేషన్లు దాఖలు అయ్యాయి. దీంతో ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి, ఏపిఎన్‌జిఒ జిల్లా ఉపాధ్యక్షులు పివిఎస్ నాగేశ్వరరావు తెలిపారు. సహాధ్యక్షులుగా సిహెచ్. వీరబ్రహ్మేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా బి.సునీల్‌కుమార్, ఎం.విజయలక్ష్మి, పి.రవిబాబు, కె.చిన్నారావు, కార్యదర్శిగా చింతల కళ్యాణ్‌కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శిగా జివి కోటేశ్వరరావు ఎన్నికయ్యారు.అలాగే సంయుక్త కార్యదర్శిగా యం.శ్రీనివాసరావు, వై.నాగరాజు, లింగారెడ్డి, పి.ప్రసాద్, వై.పద్మజ, కోశాధికారిగా కె.విజయబాబు, డిఇసి మెంబర్లుగా ఎం.శ్రీనివాసరావు, పి.గాబ్రియల్, ఎస్.కె.అబ్దుల్ అలా, కె.బుజ్జిబాబు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఏపిఎన్‌జిఒ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఘంటసాల శ్రీనివాసరావు, సిహెచ్.సతీష్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ ఏకగ్రీవంగా జరగటం సంతోషకరమన్నారు.



నూతన కార్యవర్గ సభ్యులు



వైద్యసేవలందిస్తున్న వైద్యులు

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి- తెనాలి

వాసవి సేవా సమితి, శంకర కంటి ఆసుపత్రి, అంధత్వ నివారణ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరాలయంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు వరద వెంకట శేషగిరిరావు మాట్లాడుతూ సెప్టెంబర్ నెల 18న నిర్వహించిన వైద్య శిబిరంలో ఆపరేషన్లు అవసరమైన 350మందికి కంటి ఆపరేషన్లు చేయడం జరిగిందని, వారిని శిబిరంలో పరీక్షించి అవసరమైన మందులు అలాగే కళ్ళజోళ్ళు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో సమితి కార్యదర్శి పెండ్యాల సుబ్బారావు, గ్రంధి సేతు మాధవరావు జి వెంకట భాస్కర సుధీర్ టి సూర్యనారాయణ , వైద్య బందం పాల్గొన్నారు.

బరంబాస్ హత్య కేసులో 4వ నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్

బరంబాస్ హత్య కేసులో 4వ నిందితుడు గరికపాటి వెంకటేశ్వరరావు (38)ను అరెస్టు చేసినట్లు జిల్లా ఎల్అండ్ఓ అడిషనల్ ఎస్పి పి. అనిల్ కముఆర్ తెలిపారు. కృష్ణాజిల్లా , ముర్వమండలంలోని పెదపూడి గ్రామం ఎరుకుల కూచిపూడికి చెందిన వ్యక్తిగా గుర్తించామన్నారు. శనివారం చినరావూరు గ్రామంలోని గుండూరు కాలువ పాత ఫ్లైఓవర్ వద్ద అతని అరెస్టు చేసినట్లు తెలిపారు. అతని వద్ద నుండి బంగారపు చైను,నేరానికి ఉపయోగించిన స్కూటీ, నగదు రూ.30వేలను స్వాధీన పరచుకొని, మధ్యాహ్నం 12.30 గం.లకు రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

అవినీతి నిర్మూలనకు ప్రజలను చైతన్యం చేయాలి

- జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి



ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

అవినీతి నిర్మూలనకు ప్రజల్ని చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి అన్నారు. శనివారం కలక్టరేట్‌లోని ఎస్ఆర్‌శంకరన్ హాల్లో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యక్రమానికి హాజరైన ఉద్యోగులతో కలెక్టర్ అవినీతిపై వ్యతిరేకంగా పోరాడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవినీతిపై గత దశాబ్ద కాలంలో ప్రజల్లో చైతన్యం వచ్చిందని, అవినీతిపై ప్రజలను మరింత చేతన్యవంతులను చేయడానికి కృషి చేయాల్సి ఉందన్నారు. ప్రతి ప్రభుత్వ ఆఫీసులో అవినీతికి పాల్పడినా, లంచం అడిగినా టోల్ ఫ్రీ నెం.14400కు ఫోన్ చేయాలని సూచించారు. గుంటూరు రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్సుమెంట్ ఎస్పి ఎస్‌వి.మాధవ్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి, జాయింట్ కమీషనర్ జిఎస్‌టి మధు బాబు, డియం అండ్ హెచ్‌ఓ డా. సుమయా ఖాన్; డిఆర్‌ఓకె చంద్ర శేఖర రావు, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమీషనర్ తరుణ్, అడిషనల్ ఎస్పీ (క్రైమ్) ఏ. శ్రీనివాస రావు, జియంసి డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినీవిద్యార్థులు

అవినీతికి మేము వ్యతిరేకం

ప్రజాశక్తి -దుగ్గిరాల

అవినీతి తాము వ్యతిరేకంగా ఉంటామని, అవినీతికి పాల్పడిన వారి సమాచారం సంబంధిత అధికారులకు తెలియజేస్తామని స్థానిక ఆర్ఆర్ఆర్ఎం డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అక్టోబర్ 31వ తేదీ నుండి నవంబర్ ఆరవ తేదీ వరకు జరిగే సెంట్రల్ విజిలెన్స్ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దుగ్గిరాల కు చెందిన హెచ్‌పీ గ్యాస్ డీలర్ ఇన్సాన్ గ్యాస్ ఏజెన్సీస్ వారి ఆధ్వర్యంలో అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతిజ్ఞలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నుండి సర్టిఫికెట్లు అందుతాయి. వైస్ ప్రిన్సిపాల్ టి రాఘవరెడ్డి ఇంచార్జ్ పూర్ణచంద్రరావు,హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీస్ సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామ సచివాలయాలతో సమర్థవంతంగా సేవలు

ప్రజాశక్తి - చేబ్రోలు

గ్రామ సచివా లయాలతో ప్రభుత్వ సేవలను సమర ధ్వంతంగా నిర్వహి స్తున్నట్లు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తెలిపారు. శనివారం చేబ్రోలు గ్రామంలో కొత్తగా రూపుదిద్దుకున్న ప్రభుత్వ నూతన సచివాలయం-1, సచివాలయం -2 లు, నూతన ఆర్‌బికె సెంటర్లను ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు గతంలో మాదిరిగా కాకుండా దరఖాస్తు చేసుకున్న వెనువెంటనే లబ్దిదారులకు సమస్యలు పరిష్కారం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుజాత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాబురావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు తెనాలి నందు
ఓ.యస్.273/2013

బిట్వీన్:
చుండూరు ఆంజనేయ గురుప్రసాద్ అండ్ ఇతరులు ...వాదులు
మరియు
యర్రు ఉదయలక్ష్మి అండ్ ఇతరులు ...ప్రతివాదులు
టు:ధనరామ్ చౌదరి, ప్రొప్రైటర్ ధనలక్ష్మి రెడీమేడ్స్, 22-11-11, గాంధీచౌక్, తెనాలి.

పై నెంబరు పిటీషన్‌లో 7వ ప్రతివాది కోర్టువారు పంపిన నోటీసులను తీసుకొనక త్రిప్పి పంపుచున్నందున, కోర్టువారు పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు ఆర్డరు వేసి యున్నారు. కావున పై దావాలో 7వ ప్రతివాది ది.21-11-2022న ఉదయం 10-30గం॥లకు పై కోర్టునందు స్వయముగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరు కావలెను. లేనియెడల మీకు పరోక్షముగా పిటీషన్ తీర్మానించబడును.
వాయిదా:21-11-2022

ఎస్.బి.శివ,
పిటీషనర్స్ తరపు అడ్వకేట్.

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.305/2022

బిట్వీన్:
Popuri Sambasiva Rao ...వాది
ఎదిరి
Athota Mojes Babu ...ప్రతివాది
To,
Athota Mojes Babu, S/o Chandra Vas,
Pedaparimi Village, Tulluru Mandal,
Guntur Dist.

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టుద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది.21-11-2022వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం.10-30ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా:21-11-2022

బి.విజయ కుమార్,
వాది తరపు అడ్వకేట్,
తెనాలి, సెల్ నెం.9010201029

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా!

నా క్లయింటు శ్రీ **విష్ణుమొలకల లక్ష్మీప్రసాద్**, తండ్రి: నరసయ్య, ఖమ్మం వారికి సంబంధించిన రిజిష్టర్డ్ ఆఫీస్ గుంటూరుకు చెందిన ఒరిజినల్ రిజిష్టర్డ్ డాక్యుమెంట్స్ **331/1998** మరియు **334/1998** నెంబర్లు గల ఒరిజినల్ దస్తావేజు కాగితాలను ది.6-9-2022న జిరాక్స్ నిమిత్తమై టూవీలర్‌పైన ఇల్లందు క్రాస్ రోడ్డు నుండి గట్టయ్య సెంటర్‌కు తీసుకొని వెళ్తుండగా మార్గమధ్యంలో జారి పడిపోయినవి. తిరిగి ఎంత ఎతికినా దొరకలేదు. కావున పైన తెలిపిన ఒరిజినల్ రిజిష్టర్డ్ డాక్యుమెంట్స్ నెం.**331/1998** మరియు **334/1998** డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికినను లేదా సమాచారం తెలిసినను ఈ క్రింది చిరునామాకు తెలియపరచగలరు.

సం/- గోళ్ళమూడి సత్యప్రసాద్
అడ్వకేట్, మామిళ్ళగూడెం, ఖమ్మం,
సెల్:9849528662.

మహారాజశ్రీ మంగళగిరి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు. మంగళగిరి
ఐ.ఎ.నెం. 314/2022 ఇన్ ఓ.యస్.నెం122/2015

బిట్వీన్:
గోలి రామలక్ష్మి ...పిటీషనర్/ప్లెయిన్‌టిఫ్
మరియు
దామర్ల భావనాబుషి(డైడ్)అండ్ అదర్స్ ...11వ రెస్పాండెంట్/ప్రొపజల్ పార్టీ
టు:**(11వ రెస్పాండెంట్)**
దామర్ల ఉమాదేవి @ జయశ్రీ భర్త.వెంకటపుల్లారావు, నివాసం:చిలకలూరిపేట టౌన్ అండ్ మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబరు పిటీషన్‌లో సదరు 11 రెస్పాండెంట్ అయిన నీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా జారీ చేయు నిమిత్తం పై సూచించిన శ్రీ కోర్టువారు ది.21-11-2022వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున సదరు 11వ రెస్పాండెంట్ అయిన నీవు పై తేదీన పైన సూచించిన శ్రీకోర్టువారి ఎదుట ఉదయం గం.10-30 నిమిషములకు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీరు పరోక్షమునందు తీర్మానించెదరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఆదేశాల ప్రకారం)
వాయిదా తేది:21-11-2022

ఇట్లు
దొడ్డక బ్రహ్మయ్య,
న్యాయవాది, మంగళగిరి.
సెల్ : 98493 79667

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు తెనాలి నందు
ఓ.యస్. 338/2000 ఇన్ ఐ.ఎ.1083/2013

బిట్వీన్:
తాళ్ల శివమ్మ ఇతరులు ...పిటీషనర్స్
మరియు
1)తాడిబోయిన పద్మ, భర్త శ్రీనివాసరావు
2)తాడిబోయిన రవితేజ, తండ్రి శ్రీనివాసరావు, కవిరాజ పార్క్ ఎదురు, తెనాలి. ...జెడిఆర్స్ 26,27

పై నెంబరు ఫైనల్ డిక్రి పిటీషన్‌లో జెడిఆర్స్ 26,27 లు కోర్టువారు పంపిన నోటీసులను తీసుకొనక త్రిప్పిపంపుచున్నందున, వారికి కోర్టువారు పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు ఆర్డరు వేసినారు. కాబట్టి జెడిఆర్ 26, 27లు ది.9-11-2022న ఉదయం 10-30గం॥లకు పై కోర్టునందు స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరు కావలెను. లేని యెడల మీకు పరోక్షముగా పిటీషన్ తీర్మానించబడును.
వాయిదా:09-11-2022

ఎస్.బి.శివ
డి.హెచ్.ఆర్ అడ్వకేట్

మహారాజశ్రీ నాల్గువ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో:గుంటూరు
ఐ.ఎ 200/2022 ఇన్ ఓ.యస్. 52/2018

తేరా జాన్ గెర్మోన్ శ్రీనివాసరావు ...పిటీషనర్/ప్రతివాది
మరియు
మాదల వెంకట రమణయ్య ...రెస్పాండెంట్/వాది
టు,
మాదల వెంకట రమణయ్య, తండ్రి వెంకట సుబ్బయ్య డోర్ నెం.7-11-193/1, 4వలైను, అరండల్‌పేట, డొంకరోడ్డు, గుంటూరు.

యి నంబరు దావాను వాది ఫోర్జరీ తో స్పేసిఫిక్ పర్ఫామెన్స్ దావాను ప్రతివాదిపై(నా పై)దాఖలు చేసియున్నారు అని, సదరు దావాను ప్రతివాదుల అయిన నాకు తెలియకుండా నాలుగు సంవత్సరముల తరువాత నాట్ ప్రెస్ చేసియున్నారని. సదరు పిటీషనర్ దావా దాఖలుకుముందే ఒరిజినల్ డాక్యుమెంట్స్‌ను అపహరించి యున్నారని క్రైమ్ నెం. 159/2016 (ఎఫ్.ఐ.ఆర్) పెండింగ్‌లో అరండల్‌పేట పోలీస్ స్టేషనులో వుండియున్నది అని సదరు రెస్పాండెంట్‌ను (వాది) ఈ నంబరు దావాలో డాక్యుమెంట్స్‌ను రిటర్న్ తీసుకొని వెళ్ళిన యెడల క్రిమినల్ కేసు ఇన్వస్టిగేషన్ ఇబ్బందికలుగునని సదరు డాక్యుమెంట్స్‌ను వాదికి ఇప్పించవద్దని కోరుచూ ఐ.ఎ. 200/2022 దాఖలు చేయగా శ్రీకోర్టువారు రెస్పాండెంట్(వాది) సదరు పిటీషనరుపై నోటీసును పేపరు ప్రకటన ద్వారా ది.15-11-2022నకు వాయిదా వేసియున్నారు. గనుక వాయిదా రోజున పైకోర్టువారి ఎదుట ఉదయం 10-30ని॥లకు హాజరు అయి ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనియెడల పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు
టి.జె.జి.శ్రీనివాసరావు
పిటీషనర్ (In person)

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు తెనాలి నందు
ఓ.యస్.273/2013 ఇన్ ఐ.ఎ. 108/2022

బిట్వీన్:
చుండూరు ఆంజనేయ గురుప్రసాద్ అండ్ ఇతరులు ...పిటీషనర్స్/వాదులు
మరియు
యర్రు ఉదయలక్ష్మి అండ్ ఇతరులు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు
టు:ధనరామ్ చౌదరి, ప్రొప్రైటర్ ధనలక్ష్మి రెడీమేడ్స్, 22-11-11, గాంధీచౌక్, తెనాలి. **రెస్పాండెంట్/డి7**

పై నెంబరు పిటీషన్‌లో 7వ రెస్పాండెంట్ కోర్టువారు పంపిన నోటీసులను తీసుకొనక త్రిప్పి పంపుచున్నందున, కోర్టువారు పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు ఆర్డరు వేసియున్నారు. కావున 7వ రెస్పాండంట్ ది.21-11-2022న ఉదయం 10-30 గం॥లకు పై కోర్టునందు స్వయముగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరు కావలెను. లేనియెడల మీకు పరోక్షముగా పిటీషన్ తీర్మానించబడును.
వాయిదా:21-11-2022

ఎస్.బి.శివ,
పిటీషనర్స్ తరపు అడ్వకేట్.

బహిరంగ ప్రకటన

మా క్లైంటు గుంటూరు సిటీ, శ్రీనివాసరావుపేట, 3వ లైను, డోర్ నెం.25.17.491 కాపురస్తులు అనిమిశెట్టి రామకోటయ్య గారి కుమారుడు అనిమిశెట్టి శివనాగేశ్వర రావు గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయుట ఏమనగా, మా క్లైంటు రెండవ కుమారుడైన అనిమిశెట్టి లక్ష్మీనారాయణ తన భార్య రాజేశ్వరి గారి మాటలకు ప్రభావితుడై మాక్లైంటుపై అనేక దుశ్చర్యలకు పాల్పడుతూ తల్లి, తండ్రి అనే విచక్షణ లేకుండా దౌర్జన్యంగా మా క్లైంటుపై వారి భార్య జయశ్రీ గారిపై దుర్మార్గాలకు తెగబడి వారిని కొట్టి, తిట్టి అనేక విధాల హింసిస్తూ, వారి స్థిర చరాస్తులకు భంగం కలిగించుటకు ప్రయత్నిస్తున్నారనిన్నీ, వారిచే బలవంతంగా కొన్ని తెల్లకాగితములపై, ఖాళీ స్టాంపులపై మరియూ ప్రామిసరీనోట్లపై సంతకములు, వేలిముద్రలు చేయించుకొని, వారి తాలూకు శ్రీనివాసరావుపేట, 3వ లైనులోని స్తిరాస్తి దస్తావేజులు ఎత్తుకుపోయారనిన్నీ, వారి అనుమతి లేకుండా వారి పేరిట ఇతరులకు అమ్మచూపుతున్నారనిన్నీ, కావున అట్టి విషయములు ఏవీ చెల్లవని, మాక్లైంటు ఎవరికీ ఎట్టి బాకీలు లేవనిన్నీ, సదరు అమ్మకములు, అన్యాక్రాంతములు, దావాలు మాక్లైంటును బైండు చేయజాలవని ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయుచున్నాము.

ఇట్లు
తోకల శ్రీరామకృష్ణ,బి.కామ్.,ఎల్ఎల్‌బి.,
అడ్వకేట్,
డోర్ నెం : 26-20- 375,
13వ లైన్, శివరామనగర్,
గుంటూరు-522004,
సెల్:9885642486

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.559/2022

బిట్వీన్:
Ganta Sambasiva Rao ...వాది
ఎదిరి
Kuchipudi Ashirvadam and another ...ప్రతివాదులు
To,
D1.Kuchipudi Ashirvadam,
S/o Nagabhushanam,
D2. Bhavanasi Ashirvadam,
S/o Brahmaiah,
Both are R/o Mulpur Village, Amarthaluru Mandal, Baptla Dist(Old Guntur Dist)

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టుద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది.17-11-2022వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం.10-30ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా:17-11-2022

బి.విజయ కుమార్,
వాది తరపు అడ్వకేట్,
తెనాలి, సెల్ నెం.9010201029

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE No. 187/2021

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET, REP BY ITS FOREMAN/BR.MANAGER ...DISPUTANT
AND
MR.BAVISETTI CHANDRASEKHAR RAO AND OTHERS ...OPPONENTS
TO,
OPPONENT NO.4:
MR.PERLA ANAND KUMAR,
S/o.JAGANMOHAN RAO,
R/o.F.NO.1H, BLOCK NO.2,
ANANDA NILAYA APARTMENTS,
SANGADIGUNTA, GUNTUR.

Please take notice that the above dispute is filed against Opponent No.4 of you and 5 others for recovery of Rs.10,48,640/-(Rupees TEN LAKHS FORTY EIGHT THOUSAND SIX HUNDRED AND FORTY ONLY)and the same is posted to 19-11-2022 for the appearance of you i.e., Opponent No.4 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10-30 A.M., if you failed to attend the O/o. Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT



మ్యాప్ పరిశీలిస్తూ రైతులతో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కలెక్టర్, ఎమ్మెల్యే

ఔటర్ రింగ్ రోడ్డుకు స్థల పరిశీలన

ప్రజాశక్తి- నరసరావుపేట

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి పరిశీలన కార్యక్రమంలో శనివారం జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు పట్టణం చుట్టూ మంజూరైన బైపాస్ రోడ్డు ఏర్పాటుకు సంబంధించి కేసానుపల్లి, జొన్నలగడ్డ, సత్తెనపల్లి రోడ్డులోని ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం రైతుల వద్ద నుంచి భూముల వివరాలు, భూ సమీకరణ గురించి చర్చించారు. రైతులతో ముఖాముఖి నిర్వహించి స్థానిక సమస్యలను, భూ సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులతో క్షేత్రస్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి రింగ్ రోడ్డు నిర్మాణంపై ముందుకు వెళతామన్నారు.

కార్తీక మాసంలో పర్యాటక శాఖ ప్రత్యేక ప్యాకేజీ

ప్రజాశక్తి- విజయపురిసౌత్



కార్తీక మాసం సందర్భంగా ఏపీ పర్యటక శాఖ ఆధ్వర్యంలో నాగార్జున సాగర్‌లోని హరిత రిసార్ట్, లాంచీ స్టేషన్,ఎత్తిపోతలలో ప్రత్యేక ప్యాకేజిలు సిద్ధం చేసినట్లు హరిత రిసార్ట్ మేనేజర్ శ్రీని వాస్ తెలిపారు.ఆయన శనివారం విజయపురిసౌత్‌లో విలేకరులతో మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా పర్యాటక ప్రాంతాలకు వచ్చే సందర్శకుల కోసం రుచికరమైన ప్రత్యేక వంటకాలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. లాంచీ స్టేషన్ నుంచి నాగార్జున కొండ వెళ్లే పర్యాటకులకు బోటింగ్ టికెట్, శాకాహార భోజనంతో పెద్దలకు రూ.350, పిల్లలకు రూ.300గాప్యాకేజి ధర ఉంటుందన్నారు. ఎత్తిపోతల సందర్శించే పర్యాటకుల కోసం ఎత్తిపోతల ప్రవేశ టికెట్ తో పాటు బ్రేక్ ఫాస్ట్,భోజనంతో పెద్దలకు రూ.400, పిల్లలకు రూ.350 గా ప్యాకేజి ధర ఉంటుందన్నారు. పర్యాటక ప్రాంతాలకు వచ్చే సందర్శకులు, కార్తీక మాస వన సమారాధన చేసుకునే నిర్వాహకులు మరిన్ని వివరాలకు 9154922650 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

అర్హత ఉన్న వారికి సకాలంలో రుణాలు

ప్రజాశక్తి - మాచర్ల



మాచర్ల ఎస్.బి.ఐ మెయిన్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. కృష్ణారెడి

అర్హత ఉన్న వారికి సకాలంలో రుణాలు ఇచ్చి ప్రోత్స హిస్తామని మాచర్ల ఎస్.బి.ఐ మెయిన్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. కృష్ణారెడ్డి అన్నారు. శనివారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో, విదేశాలలో చదువుకునే విద్యార్థులకు వారి అవసరం మేరకు విద్యా రుణం అందిస్తామన్నారు. ఇంటి నిర్మాణంకు, వ్యక్తి గత రుణాలు, పెన్షన్‌పై లోన్స్, బంగారు నగలపై రుణాలు, కారు తదితర వాహనాల కొనుగోలుకు రుణాలు ఇస్తామన్నారు. అగ్రికల్చర్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ ఫండ్ నుండి ట్రాక్టర్లు, పవర్ ట్రిల్లర్ తదితరకు మరింత సులువుగా రుణ సౌకర్యం కల్పిస్తామన్నారు. లాకర్లు అందుబాటులో ఉన్నట్లు వివరించారు. ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన ఖాతాలు, పన్ను రాయితీ కొరకు పిపిఎఫ్ ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్స్ నెలనెలా దాచుకునే విధంగా రికరింగ్ డిపాజిట్స్ సౌకర్యం అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఖాతాదారులకు పిఎం సురక్ష బీమా యోజన, పిఎం జీవన జ్యోతి యోజన తదితర వ్యక్తి గత జీవిత బీమా, ప్రమాద బీమా సౌకర్యంతో అందిస్తున్నట్లు వివరించారు. రుణాలు కావలసిన వారు బ్యాంక్ పని వేళలలో తగిన పత్రాలతో కలిసి అదనపు వివరాలు తెలుసుకోవాలన్నారు.

రేపు ఏపీపీఎస్సీ పరీక్ష .. పకడ్బందీగా నిర్వహించాలి

- సమీక్షా సమావేశంలో డిఆర్‌ఓ వినాయకం
- పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు
- తప్పనిసరిగా గుర్తింపు కార్డు కలిగి ఉండాలి
- 9 గంటలు దాటితే పరీక్షకు అనుమతించరు



ప్రజాశక్తి -పల్నాడు జిల్లా

ఈ నెల 7 తేదీన ఏపీపీఎస్సీ ద్వారా నిర్వహించే జనరల్ స్టడీస్, మెంటల్ ఎబిలిటీ పరీక్షను సజావుగా, పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని డిఆర్‌ఓ వినాయకం అన్నారు. శనివారం సాయంత్రం నరసరావుపేట కలెక్టరేట్ కార్యాలయంలోనీ డిఆర్‌ఓ చాంబర్‌లో ఏపీపీఎస్సీ, వివిధ శాఖల అధికారులతో పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. డిఆర్‌ఓ మాట్లాడుతూ ఏడు కేటగిరీలకు సంబంధించి పోటీ పరీక్షలను ఈ నెల 7వ తేదీ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నరసరావుపేటలోని సాయి తిరు మల ఇంజనీరింగ్ కాలేజీ, ఎన్ఐటీలలో నిర్వహించనున్నట్లు చెప్పారు. పోటీ పరీక్ష నిర్వహణకు సమర్థులైన ఇన్విజిలేటర్లను నియమించాలని, అదేవిధంగా విద్యార్థినీ, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలన్నారు. పోటీ పరీక్షలు పూర్తిగా ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నందున సంబంధిత కంప్యూటర్లను ముందుగానే వాటి సమర్థతను సాంకేతిక నిపుణుల ద్వారా పరీక్షించుకోవాలని, పరీక్షాకేంద్రాలలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. తరచుగా టాయిలెట్ పేరుతో బయటికి వెళ్లే విద్యార్థులను నిశితంగా పరిశీలించాలని, పరీక్షలకు హాజరయ్యే విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, శానిటైజర్, మాస్కులను అందుబాటులో ఉంచాలన్నారు. 9 గంటల తర్వాత వచ్చే విద్యార్థులను పరీక్ష హాల్‌లోకి అనుమతించడం జరగదన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ప్రభుత్వ ఆమోదం పొందిన గుర్తింపు కార్డులు చూపించాలన్నారు. సమావేశంలో ఏపీపీఎస్సీ సెక్షన్ ఆఫీసర్ శంకర రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న పారిశుద్ధ్య కార్మికులు

వేతనాల నుండి హెల్త్ అలవెన్స్ రికవరీ దుర్మార్గం

ప్రజాశక్తి - నరసరావుపేట

హెల్త్ అలవెన్స్‌ను కార్మికుల వేతనాలు నుండే రికవరీ చేయడం దుర్మార్గమని సిఐటియు పట్టణ కార్యదర్శి సిలార్ మసూద్ అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్రకు వినతిపత్రం అందజేశారు. సిలార్ మసూద్ మాట్లాడుతూ హెల్త్ అలవెన్స్ కూడా వేతన రూపంలో ఇస్తున్నామని చెప్పి ఇప్పుడు తిరిగి వసూలు చేయడం సబబు కాదన్నారు. కార్మికులకు నష్టం కలిగించే ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కు తీసు కోవాలని డిమాండ్ చేశారు. మున్సి పల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్య క్షులు మల్లయ్య మాట్లాడుతూ కార్మికులకు రిస్క్ అలవెన్స్, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనవరి నుండి అక్టోబర్ వరకు హెల్త్ అల వెన్స్ రికవరీ చేయమని చెప్ప డం ట్రెజరీ కార్యాలయానికి ఉత్తర్వులు పంపడం రికవరీకి వసూళ్ల విషయంలో అధికారు లను ఒత్తిడి చేయడం తగద న్నారు. రాష్ట్ర కార్మిక శాఖ, మున్సిపల్ శాఖ మంత్రులు రికవరీ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని, తక్షణమే యూని యన్ నాయకులను చర్చలకు పిలవాలని, కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఈ నెల 20 నుండి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. అనంతరం యూనియన్ పట్టణ కార్యదర్శి యోహాన్ ప్రసంగించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు అచ్చి నరసింహారావు, వి. విజయలక్ష్మి, డి.లూదియమ్మ, జి.రమణ, ఎం వీర కుమార్, సిహెచ్ వెంకాయమ్మ, జె.శ్రీనివాసులు పాల్గొన్నారు.



కాశీం భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్, మండల కార్యదర్శి గుంటుపల్లి బాలకృష్ణ తదితరులు

సిపిఎం అభిమాని కాసీం కన్నుమూత

ప్రజాశక్తి - ముప్పాళ్ల

సిపిఎం సభ్యులు షేక్ దమ్మాలపాటి కాశీం (80) వృద్ధాప్యంతో శుక్ర వారం రాత్రి ముప్పాళ్లలో కన్నుమూశారు. శనివారం సిపిఎం కార్యాలయంలోని కాశీం భౌతిక కాయానికి సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ కుమార్, మండల కార్య దర్శి గుంటుపల్లి బాలకృష్ణ, నాయకులు పొట్టి సూర్య ప్రకాషరావు ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. విజయకుమార్ మాట్లాడుతు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం నుండి కాశీం పార్టీని విడనాడకుండా పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేవారన్నారు. నాయకులు చింతపల్లి నాగమల్లేశ్వర రావు, గారా జాలయ్య, కూరపాటి ప్రభాకర్, పఠాన్ సైదా ఖాన్ తొరటి అమర లింగేశ్వర రావు, గుంటు పల్లి రజనీ తదితరులు నివాళులర్పించారు. అంత్యక్రియలు ముప్పాళ్ల శ్మశాన వాటికలో నిర్వహించారు. ఖాశీంకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

రాష్ట్రంలో డ్రోన్ టెక్నాలజీని అభివృద్ధి చేస్తాం

ఎపి ఫైబర్ నెట్ చైర్మన్ గౌతమ్‌రెడ్డి



ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రాష్ట్రంలో నెలకొల్పే డ్రోన్ల తయారీ పరి శ్రమలకు మౌలిక వసతులు కల్పించడంతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆంధ్రప్రదేశ్ ఫైబర్ నెట్ చైర్మన్ గౌతమ్ రెడ్డి తెలి పారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం నలందా ఇంజనీరింగ్ కళాశాలలో అదానీ జన రల్ ఏరోనాటిక్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థకు చెందిన డ్రోన్ సెల్స్ అండ్ సర్వీస్ సెంటర్ ను గౌతమ్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ రైతాం గానికి అందుబాటులో ఉండే విధంగా డ్రోన్ టెక్నాలజీని అభివృద్ధి చేస్తామని చెప్పారు. నూజి వీడు ట్రిపుల్ ఐటి లో డ్రోన్ టెక్నాలజీ కోర్సును ప్రవేశపెడుతున్నామని వెల్లడించారు. గుంటూరులో దోమల నివారణకు డ్రోన్ ద్వారా మం దును పిచికారి చేస్తున్నారని, డ్రోన్ ద్వారా పురుగుమందు పిచికారి చేస్తే ఎకరానికి నాలుగు వందల రూపాయల ఖర్చవుతుందని అన్నారు. వ్యవసాయానికి డ్రోన్‌లు ఎంతగానో ఉప యోగపడతాయని, రాబోయే రోజుల్లో ఎరువులు కూడా డ్రోన్ ద్వారా చల్లే అవకాశం ఉంటుందని చెప్పారు. రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ చైర్మన్ ఆరిమండ వరప్రసాద్ రెడ్డి మాట్లా డుతూ డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ గుర్తింపు పొందిన మొట్టమొదటి డ్రోన్ ఇదే అన్నారు. ఈ అవకాశాన్నిరైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం డ్రోన్ పని తీరును పరిశీలించారు. కంపెనీ ప్రతినిధులు నాగ ప్రవీణ్ ,అప్రూస్, మురళీకృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి : మంత్రి అంబటి

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

స్థానిక ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో జరుగుతున్న అభి వృద్ధి పనులు వేగవంతం చేయాలని మంత్రి అంబటి రాంబాబు అధికారులను ఆదేశించారు శనివారం ఆసుపత్రి అభి వృద్ధి కమిటి సమావేశం నిర్వహించారు. చైర్మన్ హోదాలో అంబటి మాట్లాడుతూ అద నపు గదులను త్వరగా పూర్తి చేసి వైద్య సేవలు వినియోగంలోకి వచ్చేలా కృషి చేయా లన్నారు. వైద్యుల కొరత లేనందున కంటి ఆపరేషన్లు ఇక్కడే జరిగేలా చూడాలని ఆదే శించారు. కంటి వైద్యం జరుగు తున్న తీరును వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసు పత్రి వెనుక భాగాన ఏర్పాటు చేసిన జనరేటర్, ట్రాన్స్‌ఫార్మర్లను వినియోగంలోకి తీసుకురావాలని మెగా ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. డిసెంబర్ 31వ తేదీ నాటిక్లి నిర్మాణ పనులు పూర్తి కావాలన్నారు. ఈ సందర్భంగా నూతనంగా విధుల్లో చేరిన వైద్యు లను ఆయన సత్కరించారు .అదేవిధంగా అభివృద్ధి కమిటి డైరెక్టర్ కొత్త రామ కృష్ణ రూ.15 వేలు విలువ చేసే నెబిలైజేషన్ మిషన్లను వైద్యులకు అందించారు.



డాక్టర్లను సన్మానిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

జెడ్పీ అభివృద్ధే ధ్యేయం

- జెడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా
- నాణ్యత లేక మధ్యాహ్న భోజనంపై అనాసక్తి : ఎమ్మెల్సీ కెఎస్
- ప్రోటోకాల్ పాటించట్లేదని జెడ్పీటిసిలు ఆవేదన

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా పరిషత్ అభివృద్ధే తమ ధ్యేయమని, ఉన్న నిధులతోనే అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, జెడ్పీటిసిలు, ప్రభుత్వ యంత్రాంగం సహకారం అందించాలని జెడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అన్నారు. శనివారం జెడ్పీ కార్యాలయంలో స్థాయి సంఘ సమావేశాలు జరిగాయి. ప్రణాళిక, గ్రామీణాభివృద్ధి, విద్య-వైద్యం, పనులు స్థాయి సంఘాల సమావేశాలు హెనీ క్రిస్టినా అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా క్రిస్టినా మాట్లాడుతూ జెడ్పి భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిధులు తగ్గాయని, శాండ్ సీనరేజ్ బకాయిలు కూడా రావాల్సి ఉందన్నారు. ఉన్న నిధులు సర్దు బాటు చేస్తున్నామన్నారు. 57 మండలాలకుగాను 30 మండలాలకు నిధులు ఇచ్చామని, మిగిలిన వాటికీ ఇస్తామన్నారు. అదే విధంగా ఇటీవల ప్రత్తిపాడులోని ఒక జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో ప్రైవేటు ఫంక్షన్ నిర్వహించటంపై వచ్చిన ఫిర్యాదుపై సమావేశంలో చర్చించారు. ప్రభుత్వ, విద్యా కార్యక్రమాలకే జెడ్పీ హైస్కూల్ ప్రాంగణాలు ఉపయోగించాలని, ఇతర కార్యక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతులు ఇవ్వొద్దని ఛైర్‌పర్సన్ స్పష్టం చేశారు. కాగా పలువురు జెడ్పీటిసిలు మండలాల్లో జరిగే అభివృద్ధి పనులు, ప్రభుత్వ కార్యాక్రమాల్లో అధికారులు ప్రోటోకాల్ పాటించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం జెడ్పీ హైస్కూల్స్‌లో జరిగే కార్యక్రమాలకు కూడా పిలవట్లేదని పొన్నూరు, భట్టిప్రోలు తదితర జెడ్పీటిసిలు ఆరోపించారు. జెడ్పీ హైస్కూల్స్‌లో చేపట్టే పనులపై తమకు సమాచారం ఇవ్వట్లేదని, ఎక్కడైనా భవనాలు పాడై కూల్చివేయాల్సి వచ్చినప్పుడు మాత్రం తమ వద్దకు వస్తున్నారని ఛైర్‌పర్సన్ అన్నారు.


సమావేశంలో పాల్గొన్న ఛైర్‌పర్సన్, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, జెడ్పీటిసిలు, అధికారులు

మాకు సమాచారం చెప్పకపోతే ఈ పదవులు ఎందుకు అని బెల్లంకొండ జెడ్పీటిసి వెంకటరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శొంటిరెడ్డి నర్సిరెడ్డి అధ్యక్షతన 3వ స్థాయి సంఘం, పిల్లి ఉమా ప్రణతి అధ్యక్షతన 5వ స్థాయి సంఘం, బత్తుల అనురాధ అధ్యక్షతన 6వ స్థాయి సంఘ సమావేశాలు జరిగాయి. సమావేశాల్లో జెడ్పీ సిఇఒ శ్రీనివాసరెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం నాణ్యత పెంచాలి : కెఎస్

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం తినే వారి సంఖ్య క్రమంగా తగ్గుతుందన్నారు. భోజనానికి లావు బియ్యం సరఫరా చేయటమే దీనికి కారణమన్నారు. అలాగే ఇటీవల కాలంలో కోడిగుడ్డు నాణ్యత లేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. మురిగిన గుడ్డు ఇస్తున్నారన్నారు. దీనిపై విద్యాశాఖాధికారులు నిరంతం పర్యవేక్షించాలని కెఎస్ సూచించారు. దీనిపై గుంటూరు డిఇఒ స్పందిస్తూ కోవిడ్ తర్వాత మధ్యాహ్న భోజనం తింటున్న వారి సంఖ్య తగ్గిన మాట వాస్తవమేనన్నారు. కోడి గుడ్డు నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. అలాగే గుంటూరులో ఉమ్మడి జిల్లాగా ఉన్నప్పుడు రెండేళ్ల క్రితం విద్యార్థులకు పంపిణీ చేయాల్సిన బూట్లు, పుస్తకాలు, ఇతర జెవికె వస్తువులు పంపిణీ చేయకుండా ఉంచారని కెఎస్ లక్ష్మణరావు అన్నారు. అధికారులు విచారణ చేసి, నివేదిక ఇచ్చినా అవి పంపిణీకి నోచుకోలేదన్నారు. కోట్ల రూపాయాల విలువైన కిట్లు నిరుపయోగంగా ఉంచటం సరికాదన్నారు. దీనిపై డిఇఒ స్పందిస్తూ ఆయా నిల్వలు సరఫరా దారులవని చెప్పారని, వారు తీసుకెళతామని చెప్పారని సమాధానం ఇచ్చారు. సరఫరాదారులవైతే ప్రభుత్వ పాఠశాలల్లో ఎందుకు నిల్వ ఉంచారని కెఎస్ లక్ష్మణరావు, జెడ్పీ ఛైర్‌పర్సన్ ప్రశ్నించగా గతంలో ఉన్న వారు నిల్వ ఉంచారని, మాకు తెలియదని సమాధానం చెప్పటం గమనార్హం. టెన్త్ క్లాస్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇవ్వటానికి ఏర్పాట్లు చేయటంపై లక్ష్మణరావు హర్షం వ్యక్తం చేస్తూ, అల్పాహారం కూడా ఏర్పాటు చేయాలని కోరగా, ఛైర్‌పర్సన్ సానుకూలంగా స్పందించారు.

హెల్త్ అలవెన్స్ రికవరీ దుర్మార్గం

జిల్లాలో కార్మికుల నిరసనలు - ధర్నాలు - వినతులు

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఇస్తున్న వేతనాల్లో ప్రస్తుతం ఇస్తున్న హెల్త్ అలవెన్స్‌ను తిరిగి ప్రభుత్వానికి జమచేయాలనే జీఓకు నిరసనగా శనివారం గుంటూరు జిల్లాలో మున్సిపల్ కార్యాలయాల వద్ద కార్మికులు నిరసన తెలిపారు.


మంగళగిరిలో వినతిపత్రం ఇస్తున్న నాయకులు



తాడేపల్లి 6వ వార్డు సచివాలయం వద్ద నిరసన వ్యక్తంచేస్తున్న సిఐటియు

ప్రజాశక్తి-గుంటూరు : పారిశుధ్య కార్మికుల నుండి హెల్త్ అలవెన్స్ రికవరీ చేయాలనుకోవటం దుర్మార్గమని గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు బి.ముత్యాల రావు అన్నారు. హెల్త్ అలవెన్స్ రికవరీ ఉత్తర్వులు ఉపసం హరించాలని కోరుతూ శనివారం జిఎంసి ప్రధాన కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. ముత్యాలరావు మాట్లాడుతూ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో 2019 నుండి ఔట్‌సోర్సింగ్ పారిశుధ్య కార్మికులకు అమలు చేస్తున్న ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్స్‌ను 2022 జనవరి నుండి నిలిపివేయటంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టగా ప్రభుత్వం అంగీకరిం చి తిరిగి అమలు చేస్తుందన్నారు. కానీ తాజాగా జనవరి నుండి ఇచ్చిన హెల్త్ అలవెన్స్‌ను రికవరీ చేయాలని సిఎఫ్‌ఎంఎస్ అధికారుల నుండి మున్సిపల్ అధికారులకు ఉత్తర్వులు ఇవ్వటాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నామని చెప్పారు. పారిశుధ్య కార్మికులు దేవుళ్లని ప్రకటనలు ఇస్తే సరిపోదని, ఆచరణలో ప్రభుత్వ చిత్తశుద్ధి నిరూపించు కోవాలన్నారు. ధర్నాలో ఇంజినీరింగ్ విభాగం కన్వీనర్ పి.శ్రీనివాసరావు, నాయకులు కె.శివయ్య, కె.శౌరయ్య, సామ్రాజ్యం, పాశం పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి : తాడేపల్లిలోని నెహ్రు బొమ్మ సెంటర్‌లోని 6వ వార్డు సచివాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు మాట్లాడుతూ అరకొర జీతాలు ఇస్తున్న ప్రభుత్వం వేతనాల్లో కోత విధించడం సరికాదని విమర్శించారు. కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ యూనియన్ గౌరవాధ్య క్షులు బూరగ వెంకటేశ్వర్లు , ఎస్‌కె.మస్తాన్, నాని, నాయక్, లక్ష్మీ, సుబ్బులు, సామ్రాజ్యం, వరలక్ష్మి, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి: మున్సిపల్ కార్మికులకు గత ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న హెల్త్ అలవెన్సులను తక్షణమే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.బాబుప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. నిరసనలో మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్‌యూనియన్ కార్యదర్శి మంగళగిరి వెంకటేశ్వర్లు, యూనియన్ గౌరవాధ్యక్షులు షేక్ హుస్సేన్‌వలి, నాయకులు ఎం.పద్మ, కె.సుశీల, జయలక్ష్మి, ఎం.నాగరాజు, పి.భాస్కర్, ఎం.నాగార్జున, ఎస్.శ్రీనివాస్, ఎం.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



జిఎంసి ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు


తెనాలిలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు, నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి : ఎంటిఎంసి కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు సమస్యల పరిష్కారం కోరుతు ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్‌కి వినతిపత్రాన్ని అందజేశారు. ధర్నాలో మున్సిపల్ కార్పొరేషన్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ చెంగయ్య, మాట్లాడారు. ధర్నాలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై కమలాకర్, మున్సిపల్ యూనియన్ పట్టణ అధ్యక్షులు పేరం పూర్ణచంద్రరావు, ఉపాధ్యక్షులు కటారి శ్రీనివాసరావు, ముద్రబోయిన శ్రీనివాసరావు, కొండా గోపి, శివరాత్రి అంజిబాబు,కార్యదర్శిలు పచ్చల మేరీ, యన్నం వెంకట రమణ,పేరం తిరపతమ్మ, పాల్గొన్నారు.

ఐచ్ఛిక సెలవులకు వేతనాలివ్వాలి

విద్యుత్ ఎస్ఇకి ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ వినతి

ప్రజాశక్తి - తుళ్లూరు

2016 నుండి పెండింగ్ పెయిడ్ హాలిడేస్ తక్షణమే ఇవ్వాలని, ఇంక్రిమెంట్లు ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్‌కి అమలు చేయాలని కోరుతూ రాయపూడిలోని వైఎస్ఆర్ విద్యుత భవన్‌లో సర్కిల్ ఆపరేషన్ ఎస్ఇ ఎం సత్యానందంకు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పండుగ సెలవులు, పర్వదినాలు, ప్రభుత్వ సెలవు దినాల్లో విధులు నిర్వహించి నందుకు చెల్లించే వేతనాలను కార్మికులకు తక్షణం చెల్లించాలన్నారు. సిపిడిసిఎల్ పరిధిలో పది సంవత్సరాల ఇంక్రిమెంట్ అమలు నిలిపివేసిన ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించు కోవాలన్నారు. కార్మికులకు న్యాయం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బి లక్ష్మణరావు, అధ్యక్షులు జి.నాగరాజు, అమరావతి డివిజన్ అధ్యక్షులు టి.వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ పెయిడ్ హాలిడేస్ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఎస్ ఈ సత్యానందం హామీ ఇచ్చారు.


విద్యుత్ ఎస్ఇకి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

పవన్ కళ్యాణ్ కు వైసీపీ నేతల సవాల్

ప్రజాశక్తి - మంగళగిరి : పవన్ కళ్యాణ్‌కు దమ్ముంటే ఎమ్మెల్యే ఆళ్ల రామకష్ణారెడ్డి పై పోటీ చేసి గెలవాలని వైసిపి నాయకులు ఇ డేవిడ్ రాజు, సిహెచ్ దుర్గారావు, మున్నంగి వివేకానందనంద రెడ్డి తదితరులు సవాల్ చేశారు. 175 నియోజకవర్గాల్లోనూ ఏ పార్టీతో పొత్తు లేకుండా సింగిల్‌గా జనసేన బరిలోకి దిగాలన్నారు. శనివారం మంగళగిరిలో ప్రెస్ క్లబ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఇప్పటం గ్రామ అభివద్ధికి పవన్ కళ్యాణ్ ప్రకటించిన రూ .50 లక్షల విరాళం ఎందుకు ఇవ్వలేదని ఇదేనా గ్రామ ప్రజలపై ప్రేమ అని ప్రశ్నించారు.


మాట్లాడుతున్న జెవి రాఘవులు

అధికారం దక్కించుకోవడంపైనే బిజెపి దృష్టి

సింహాద్రి మహేశ్వరరెడ్డి వర్థంతి సభలో జెవి రాఘవులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : కేంద్రంలోని బిజెపికి అధికార దాహం తప్ప ప్రజా సమస్యలు పట్టడం లేదని సిపిఎం సీనియర్ నాయకులు జె వి రాఘవులు విమర్శించారు. కాజా గ్రామంలోని సిపిఎం కార్యాలయంలో శుక్రవారం రాత్రి సింహాద్రి మహేశ్వరరెడ్డి 12వ వర్ధంతి సభ సిపిఎం నాయకులు ఆళ్ల సాంబి రెడ్డి అధ్యక్షత నిర్వహించారు. తొలుత మహేశ్వర రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జె వి రాఘవులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ప్రజలకు ఉపయోగపడే పనులు ప్రాధాన్యత ఇవ్వకుండా కార్పొరేట్లకు ఉపయోగపడే పనులకే ప్రాధాన్యతనిస్తున్నారని చెప్పారు. రాష్ట్రాల్లో అధికారాన్ని ప్రాంతీయ పార్టీల నుండి కాజేసేందుకు ఎమ్మెల్యేలను సైతం కొనేస్తూ అడ్డదారిలో అధికారం లాక్కుంటున్నారని వివరించారు. జాతీయోద్యమంలో ఏమాత్రం పాత్ర లేనటువంటి బిజెపి, ఆర్ఎస్ఎస్ నేడు 75 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవ పేరుతో దేశభక్తిని ప్రబోధించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రంలోని వైసిపి టిడిపిలు పరస్పరం విమర్శలు చేసుకుంటూ ఇద్దరు కలిసి బిజెపికి వంత పాడటం పరిపాటిగా మారింద న్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదే మహేశ్వరరెడ్డికి ఇచ్చే నివాళి అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి కోటేశ్వరి, రైతు, కౌలు రైతు సంఘం నాయకులు తమ్మా ప్రసాదరెడ్డి, అప్పికట్ల ప్రకాశరావు, మాజీ ఎంపిటిసి ఈదా ప్రతాపరెడ్డి, డివైఎఫ్ఐ నాయకులు ఎస్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచార కార్యక్రమంలో న్యాయవాదులు

నగరంలో న్యాయ విజ్ఞాన సదస్సులు


ప్రజాశక్తి-గుంటూరు లీగల్ : జాతీయ న్యాయసేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈనెల 1 నుండి 13వ తేదీ వరకూ గుంటూరు నగరంలోని వార్డు సచివాలయాల్లోని ఉద్యోగులు, స్థానిక ప్రజలకు న్యాయవిజ్ఞాన సదస్సులు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఏర్పాటు చేసిన 3 బృందాలకు చెందిన ప్యానల్ లాయర్లు, పారా లీగల్ వాలంటీర్ల ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. గత ఐదు రోజులుగా నగరంపాలెం, గుండారావుపేట, మల్లారెడ్డి నగర్, శ్రీరామ్ నగర్, శ్యామలా నగర్, పట్టాభిపురం తుఫాన్ నగర్, మారుతీ నగర్, గుజ్జనగుండ్ల, ఉద్యోగ నగర్, కృష్ణ నగర్, భాగ్యనగర్ తదితర ప్రాంతాల్లో ఈ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సుల్లో ప్రాథమిక హక్కులు, విధులు, స్త్రీ చట్టాలు, బాల్య వివాహ నిషేధ చట్టం, భ్రూణ హత్యల నిరోధక చట్టం, బాల కార్మిక నిరోధక చట్టం, వినియోగదారుల రక్షణ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, ఇంటింటికీ కరపత్రాల పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో ప్యానల్ లాయర్ కట్టా కాళిదాసు, పారా లీగల్ వాలంటీర్లు సిహెచ్.గీతాంజలి, ఎస్‌కె.దరియాబి, జి.సురేష్, ఎ.దేవికారాణి, ఎస్.కె.షకీలా, కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి : ఇన్‌ఛార్జి కలెక్టర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ఎస్.ఆర్.శంకరన్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా కౌలు రైతుల కార్డులు, ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు, రైతుల ఆత్మహత్యలు, పరిహారం, ఆటో మేటిక్ మిల్క్ కలెక్షన్స్ యూనిట్స్, బల్క్ మిల్క్ కలెక్షన్స్ సెంటర్ యూనిట్స్, 90 రోజుల్లో ఇంటి పట్టాల పంపిణీ, ఇళ్ళ స్థలాల అంశం కోర్టు కేసులు పరిష్కారం, ఇళ్ళ స్థలాల లబ్ధిదారులకు ఈకేవైసీ, ఓటిఎస్, ముటేషన్ నివేదిక కార్యకలాపాలు, మార్పులు, చేర్పులు, గడచిన నెలలో మ్యుటేషన్ ద్వారా తొలగింపు గల కారణాలపై చర్చించారు. వ్యవసాయ కార్యకలాపాలు, ప్రతిపాదనలు, ఓటరు గుర్తింపు కార్డుకు ఆధార్ కార్డు అనుసంధానం, ఆన్ లైన్ కేసేస్ లోడ్ మేనేజ్ మెంట్ సిస్టమ్, లాండ్ అక్విజేషన్, రీ సర్వే, స్పందన, మిడిల్ ఫ్యామిలీస్ ఇన్ కం గ్రోత్ కార్య కలాపాలపై సమీక్షించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి ప్రణా ళికతో అధికారులందరూ పని చేయాలన్నారు. సమావేశంలో రెవెన్యూ అధికారులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, డి.సి.ఓలు,డి.ఏ.హెచ్.ఓ తదితరులు పాల్గొన్నారు.


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్



సకాలంలో వైద్యం అందించాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు

సకాలంలో అందరికీ వైద్యం అందించాలని, పై అధికారుల నుండి వచ్చిన ఆదేశాలను పాటించాలని డిఐఓ డాక్టర్ గీతాంజలి, ప్రోగ్రాం ఆఫీసర్ పద్మజ, సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యుకేటర్ ఖాజావలి అన్నారు. మండలంలోని తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం వారు తనిఖీ చేశారు. వ్యాక్సిన్ నిల్వ ఉంచిన గదిని పరిశీలించారు. సంబంధిత రికార్డులను చెక్ చేశారు అనంతరం పలు సలహాలు సూచనలు అందజేశారు. డాక్టర్లు ప్రియాంక, వెలి గొండ రెడ్డి, ఏఎన్ఎంలు సిబ్బంది పాల్గొన్నారు.



గార్డెన్ ఏర్పాటుకు నిర్ణయం

ప్రజాశక్తి - ఈపూరు

ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత పారిశుద్ధ్య సిబ్బందిపై ఉందని అభివృద్ధి కమిటి సభ్యులు మందపాటి రామారావు అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో అభివృద్ధి కమిటి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్య సేవలు, వైద్య పరికరాలు, వైద్యులు, వైద్య, ఇతర సిబ్బంది హాజరు, పని తీరుపై చర్చించారు. ఆసుపత్రి చుట్టూ ఉన్న ఖాళీ ప్రదేశాలు అపరిశుభ్రంగా ఉండటంతో విషపురుగులు వస్తున్నాయని, ఆ ప్రదేశంలో గార్డెన్ ఏర్పాటు చేసేలా నిర్ణయించారు. నూతనంగా బాధ్యతలు స్వీక రించిన వైద్యులు మెరుగైన సేవలు అందించాలని కమిటీ సభ్యులు కోరారు. సమావేశంలో కమిటీ సభ్యులు కుమ్మెత శ్రీనివాస్ రెడ్డి, వైద్యులు బి.లక్ష్మీ భవాని,వి. సుధాకర్, బి.రాంబాబు, రేణుకా దేవి, డి. వాసు,అనూష,కె సునీత పాల్గొన్నారు.

విద్యార్థులకు భావవ్యక్తీకరణ చాలా అవసరం

ప్రజాశక్తి- ముప్పాళ్ల



విద్యార్థులకు భావ వ్యక్తీకరణ, భావ ప్రకటన చాలా అవసరమని వాటికి వక్తృత్వ పోటీలు వేదికగా మారతాయని జనవిజ్ఞాన వేదిక పట్టణ అధ్యక్షుడు న్యాయవాది ఏడు కొండలు అన్నారు. శనివారం మండలం లోని మాదల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వక్తృత్వ పోటీలు, అవ గాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంత విజ్ఞానం ఉన్నప్పటికీ భావ వ్యక్తీకరణ లేనట్లయితే ఇప్పుడున్న వ్యవస్థలో మనుగడ కష్ట మేనని అన్నారు. తెలివితేటలు పరిజ్ఞానం ఉన్నప్పటికీ భావ ప్రకటన చేయలేని వ్యక్తులకు అవకాశాలు రావడం లేదని, విద్యార్థి దశ నుండే వివిధ వక్తృత్వ, ఉపన్యాస,వ్యాసరచన పోటీల్లో పాల్గొనడం ద్వారా భావ ప్రకటనను తెలిపే అవ కాశం కలుగుతుందన్నారు. ఈ నెల 12 వ తేదీన సత్తెనపల్లి అమరావతి స్కూల్లో జరిగే పోటీలను విద్యార్థినీవిద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు బత్తుల కృష్ణయ్య, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నాగార్జున కొండను సందర్శించిన హైకోర్టు జడ్జి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి ఏ.వి రవీంద్ర బాబు కుటుంబ సమేతంగా శనివారం ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున కొండను సందర్శించారు. స్థానిక లాంచీ స్టేషన్ నుంచి నాగసిరి లాంచీలో కొండకు వెళ్లారు. అక్కడ మ్యూజియంలోని బుద్ధుని చరిత్ర, పాలరాతి విగ్రహలను,శిల్పాలను, పురా తన కాలంలోని పనిముట్లను తిలకించారు. మాన్యుమెంట్స్ శ్రీచైత్యం, మహ స్తూపం,9 అడుగుల బుద్ధుని పాలరాతి విగ్రహం,దలైలామా నాటిన బోధి వృక్షంను తిలకించారు.అనంతరం బుద్ధవనం, నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ను సందర్శించారు.

రూ.48 లక్షలతో అదనపు తరగతిగదుల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - ముప్పాళ్ల

మండల కేంద్రమైనా ముప్పాళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు నేడు ఫేజ్-2 కింద 48 లక్షలతో నిర్మించనున్న నాలుగు అదనపు తరగతి గదుల నిర్మాణానికి శనివారం జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి మారురి పద్మ, జెడ్పీటీసీ శిరిగిరి చంద్రకళ, ఎంపిడివో పుట్టారెడ్డి, తహశీల్దార్ భవానీశంకర్, ఈవోపిఆర్డీ రూపావతి, ఎంఇవో ఒంగోలు రాజు,హెచ్ఎమ్ పార్వతి మండల వైసీపీ నాయకులు ఎంజెఎం రామలింగారెడ్డి, శిరిగిరి గోపాలరావు ముప్పాళ్ల, చాగంటివారిపాలెం సర్పంచ్ లు సతీష్, పీలా గాయత్రీ లక్ష్మణ్ ,బుజ్జి తదితరులు పాల్గొన్నారు.





బోయ, వాల్మీకులను ఎస్‌టిలో చేర్చొద్దు

ప్రజాశక్తి - మాచర్ల : బోయ, వాల్మీకి కులాలను ఎస్.టి జాబితాలో చేర్చ వద్దని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో ఆందోళన నిర్వహించారు. సంఘ రాష్ట్ర అధ్య క్షులు శ్రీనునాయక్ మాట్లాడుతూ జిఓ 52ను, ఆనంద్ శామ్యుల్ కమిషన్‌ను రద్దు చేయాలన్నారు. గిరిజన సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, తహశీల్దార్ కార్యాల యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రామ వత్ అంజినాయక్, కేతావత్ పాండు నాయక్ పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో వంట మనిషి, స్వీపర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-నరసరావుపేట : పల్నాడు జిల్లాలో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న వంట మనిషి సహాయకులు స్వీపర్ వాచ్మెన్ పోస్టుల్లో రోజువారి వేతనం కింద పనిచేసేందుకు ఆసక్తి అర్హులైన మహిళల నుంచి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటప్పయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలో ఆయా ఉద్యోగాలకు సంబంధించి 77 ఖాళీలు ఉన్నట్టు తెలిపారు. 2022 -2023 విద్యా సంవత్సరానికి గాను 2023 ఏప్రిల్ నెల వరకు నెల రూ. 7 వేల వేతనం చెల్లించనున్నట్టు పేర్కొన్నారు అభ్యర్థులు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని 7వ తరగతి మార్కుల పత్రం స్టడీ సర్టిఫికేట్ తో పాటు ఆధార్ జనన ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 4 నుంచి 9 వ తేదీ వరకు పనిదినాల్లో నరసరావు పేటలోని సమగ్రశిక్ష కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని తెలిపారు.

సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి -ముప్పాళ్ల : మండల ఎంపిపి మారురి పద్మారామ లింగారెడ్డి అధ్య క్షతన మండల సర్వసభ్య సమా వేశం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్ని గ్రామా ల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. అదే విధంగా గ్రామాల్లో అభివృద్ధి పనులపై, తీసుకోవాల్సిన చర్యలపై ఈ సందర్భంగా గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధి కారులకు తెలియజేశారు. సమావేశంలో ఎంపిడివో పుట్టారెడ్డి, ఈవోపిఆర్డీ రూపావతి జెడ్పీటీసీ చంద్ర కళ, ఎంపిటిసిలు,సర్పంచ్‌లు పాల్గొన్నారు

నడిగడ్డలో 'గడపగడపకు'

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని నడిగడ్డ గ్రామంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే గొల్ల బ్రహ్మనాయుడు హాజరై ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల నమూనాలను అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నేరుగా సంక్షేమ పథకాలు వారి ఖాతాల్లోకి జమవుతున్నాయని తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకే ప్రభుత్వం గడపగడపకు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు.

బ్యాటరీ ట్రై సైకిల్స్ పంపిణీ

ప్రజాశక్తి -వినుకొండ

నియోజకవర్గంలోని 21 మంది దివ్యాంగులకు శనివారం స్థానిక వైసిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు బ్యాటరీ ట్రై సైకిల్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి 10 మంది దివ్యాంగులకు మూడు చక్రాల మోటార్ వాహనాలు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. 70 శాతానికి పైగా వైకల్యం కలిగి 18 నుంచి 45 ఏళ్ల లోపు వారు 10వ తరగతి పాసైన దివ్యాంగులు అర్హులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

న్యాయవ్యవస్థపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - మాచర్ల

విద్యార్థి దశ నుండి న్యాయ వ్యవస్థ పట్ల అవగాహన అవసరమని స్థానిక కోర్టు న్యాయమూర్తి సి.మధుబాబు అన్నారు. స్థానిక క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో న్యాయ వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మన ప్రవర్తన సన్మార్గంలో ఉం డేందుకు దైనందిన జీవితంలో ఉపయోగపడే వివిధ చట్టాలు, అందుకు అవసరమైన న్యాయం పొందేందుకు ఉన్న అవకాశాలను తెలుసుకోవటం మంచిదన్నారు. సదస్సులో ప్రభుత్వ న్యాయవాది జి. వెంకటేశ్వర్లు, సభ్యులు గౌస్‌పాషా, ప్రిన్సిపాల్ హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని పల్నాడు జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యుడు శేరెడ్డి గోపిరెడ్డి అన్నారు. శనివారం సచివాలయం-2 వద్ద కొప్పునూరు ప్రాథమిక కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యామిలి డాక్టర్ విధానం వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. మాచర్ల ఎంపీపీ బూడిద శ్రీను పాల్గొన్నారు.

బాలల హక్కులపై ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి - అమరావతి

మండల కేంద్రమైన అమరావతి గురుకుల పాఠశాల ప్రాంగణంలో శనివారం బాలల హక్కులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ ఆధ్వ ర్యంలో గురుకుల పాఠశాల, సెయింట్ అగస్టిన్ స్కూల్, పల్లోటి కాలేజీ ఉపాధ్యాయులకు ఈ శిక్షణ కార్యక్రమం జరి గింది.

కర్లకుంటలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్

ప్రజాశక్తి - రొంపిచర్ల

మండలంలోని రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కర్లకుంటలో వైయస్ఆర్ హెల్త్ క్లినిక్ ఫ్యామిలీ కాన్సెప్ట్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ దేవుళ్ళ కోటేశ్వరరావు ప్రారంభించారు.

విద్యార్థులకు నేత్ర, దంత పరీక్షలు

ప్రజాశక్తి - అచ్చంపేట

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అచ్చంపేట గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఆర్ బి ఎస్ కే సమస్త ప్రతినిధుల బృందం శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు.

10న రైతు సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి పెదనందిపాడు రూరల్

ఈ నెల10 వ తేదీ సాయంత్రం 3 గం.లకు పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్‌లో గుంటూరు చానల్ ను పర్చూరు వరకు పొడిగించేందుకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరుతూ రైతు సదస్సు నిర్వహిస్తున్నట్లుగా రైతు సంఘం, కౌలు రైతు సంఘం నాయకులు శనివారం సాయంత్రం విలేకర్లకు తెలిపారు స్థానిక విశ్రాంత ఉద్యోగస్తుల కార్యాలయంలో కరపత్రాలు ఆవిష్కరించారు. సిఐటియు.జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా గుంటూరు చానల్ సమస్యపై పోరాడుతున్నా సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. హామీలకే పరిమితమైందని, సమస్య పరిష్కారానికి నిధులు కేటాయించలేదని అన్నారు. ఈ సదస్సులో అన్ని రైతు సంఘాల ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతు సంఘం మండల అధ్యక్షులు ముద్దన వెంకటేశ్వర్లు ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, నల్లమడ రైతు సంఘం నాయకులు డా.కొల్లా రాజమోహన్ రావు, రైతు సంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు, రైతు నాయకులు నర్రా బాల కష్ణ, కుర్రా హరిబాబు, కాకుమాను నాగేశ్వరరావు , మండల రైతు, కౌలు రైతు సంఘం నాయకులు పాల్గొంటారని తెలియజేశారు.


డాన్స్ మాస్టర్ శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న బృందం

వెస్టన్ డాన్స్ కొరియోగ్రాఫర్ శ్రీనివాసరావుకు సత్కారం

ప్రజాశక్తి- తెనాలి

ఎన్టీఆర్ శత జయంతి వేడుకలలో భాగంగా ప్రతి శని, ఆదివారాల్లో శఖ పురుషుడు ఎన్టీఆర్ సినీ,రాజకీయ వ్యక్తిత్వంపై సమీక్షా సదస్సును స్థానిక స్థానిక కొత్తపేట పెన్షనర్స్ అసోసియేషన్ హల్‌లో శనివారం నిర్వహించారు. 1989లో సాధారణ ఎన్నికలలో ఎన్టీఆర్ ఓటమి, ప్రతిపక్ష నేతగా ఆయన పాత్ర అనే అంశంపై ముఖ్య వక్తలుగా ప్రముఖ గాయకులు, ఉపాధ్యాయులు కె. కృష్ణ సాయిప్రసాద్, టీడీపి సీనియర్ నేత వి.వేంకటేశ్వరరావులు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రముఖ వెస్టన్ డాన్స్ కొరియోగ్రాఫర్ జిరిపురపు శ్రీనివాస్‌ను ఎన్టీఆర్ శత జయంతి కమిటీ ఘనంగా సత్కరించారు. టిడిపి నాయకులు మాదల కోటేశ్వరరావు, వై అనిత, కే ఏడుకొండలు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, అభిమానులు పాల్గొన్నారు.

సచివాలయాల తనిఖీ

ప్రజాశక్తి - తాడేపల్లి :మండల పరిధిలోని డ్రైవర్స్ కాలనీ, శివదుర్గాపురంలోని 9, 10 సచివాలయాలను ఎంటిఎంసి అడిషినల్ కమిషనర్ కె.హేమామాలి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులు ,రిజిస్టర్లు, అటెండెన్స్‌ను పరిశీలించారు. సిబ్బంది అందరూ తప్పనిసరిగా అటెండెన్స్ మెయిన్‌టైన్ చేయాలని ఆదేశించారు. సచివాలయ సెక్రటరీలు, వాలంటీర్లతో కలిసి వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొని అవి పరిష్కారం అయ్యేందుకు కృషిచేయాలని కోరారు.

పతంజలి ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - చేబ్రోలు: చేబ్రోలు పతాంజలి ఆరోగ్య కేంద్రంలో ప్రతి శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని శాఖా నిర్వాహకులు శరణం సీతారామయ్య తెలిపారు. శనివారం ఆరోగ్యం కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు ఎండి పోపూరి శిరీష పంచకర్మ, న్యూట్రిషన్ కార్డియాలజీలో డిప్లమా పొంది అన్ని రకాల వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారని తెలిపారు. డాక్టర్ సలహాల మేరకు అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా మోకాళ్ళ నొప్పులకు ప్రత్యేక వైద్యం, మందులు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు .వైద్య శిబిరం ప్రతి శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహిస్తారని ఈ అవకాశాన్ని పరిసర గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.


డాక్టర్ పోపూరి శిరీషకు అభినందనలు తెలుపుతున్న సీతారామయ్య

మూడు నెలలైనా ఇవ్వని జీతాలు

ప్రజాశక్తి - తుళ్లూరు


తుళ్లూరులో ఆందోళన చేస్తున్న పారిశుధ్య కార్మికులు

మూడు నెలలుగా పెండింగ్ వేతనాలు చెల్లించాలని, తమ సమస్యలు పరిష్కరించాలని కార్మికులు పని విరామ సమయంలో చేస్తున్న నిరసనలు శనివారానికి 29 వ రోజు చేరుకున్నాయి. ఈ సందర్భంగా శనివారం రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం.రవి, అధ్యక్షులు చెరుకూరి సుశీల, కార్యదర్శి రాచూరి వేణు తుళ్లూరులో ఓ ప్రకటన విడుదల చేసి మాట్లాడారు. సిఆర్ డి అధికారులు, ప్రజాప్రతినిధులు, 29 గ్రామాల్లోని వివిధ రాజకీయ పార్టీల నాయకులకు, గ్రామ పెద్దలకు తమ సమస్యలను అర్జీల రూపంలో అందజేశామని, సీఆర్డీఏ కార్యాలయం వద్ద కార్మికుల ధర్నా నిర్వహించారన్నారు. రాజధాని గ్రామాల్లో పారిశుధ్య కార్మికుల ఆకలి యాత్ర నిర్వహించామని అయినప్పటికీ ప్రభుత్వం, అధికారుల్లో స్పందన కనిపించడం లేదని అన్నారు. కార్మికులకు పెండింగ్ జీతాలు నాలుగో నెల గడుస్తున్నా జీతాలు చెల్లించకపోవడంతో కార్మికుల కుటుంబాలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అర్ధకాలితోనే విధినిర్వహణలకు హజరవుతున్నారని అన్నారు. పారిశుధ్య కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. నెలల తరబడి జీతాలు చెల్లించకపోవడం మంచిదికాదని అన్నారు. ప్రభుత్వానికి మానవత్వం ఉంటే వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సుమిత్ ఏజెన్సీ టెండరు డిసెంబర్ నాటికి పూర్తవుతున్న నేపథ్యంలో కొత్త టెండరును పిలవాలని, కార్మికులను అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్‌లోకి తీసుకొని పని భద్రత కల్పించాలని వారు కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే కార్మికుల ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కౌలు రైతుల బ్యాంకు రుణాలు వెంటనే రద్దు చేయాలి

ప్రజాశక్తి పెదనందిపాడు రూరల్


తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసనలు తెలుపుతున్న బైరగాని శ్రీనివాసరావు

కౌలు రైతుల బ్యాంకు రుణాలు రద్దు చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం పెదనందిపాడు ఎంఆర్ఓ కార్యాలయం వద్ద కౌలు రైతులు ధర్నా నిర్వహించి తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ గత నాలుగు ఏళ్లుగా అతివృష్టి, అనావష్టి, చీడ పీడల కారణంగా కౌలు రైతులు తీవ్రంగా నష్ట పోయారని , అప్పుల పాలై దిక్కు తోచని స్తితిలో ఉన్నారని అప్పులు రద్దు చేయకపోతే ఆత్మహత్యలే శరణ్యమని అన్నారు. భూ యజమానితో సంభంధం లేకుండా పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి కొత్తా శివ నాగేశ్వరరావు మాట్లాడుతూ స్తానిక బ్యాంకుల వారు గతంలో తీసుకున్న రుణాలను కట్టాలని స్టాంపులు అంటించిన కాగితాలపై కౌలు రైతుల చేత సంతకాలు చేయించుకుంటున్నారని అన్నారు. బ్యాంకు లో సిసి కార్డులు జెఎల్‌సి రైతు మిత్ర గ్రూపుల ద్వారా తీసుకున్న పాత బకాయిలన్నీ రద్దు చేసి కౌలు రైతుల ఆత్మహత్యలు పెరగకుండా చూడాలని తాహశీల్దారు షేక్ మహబూబ్ సుభానిని కోరారు. రైతు సంఘం నాయకులు కొత్తా వెంకట శివరావు, జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, డి. రమేష్ బాబు, నాయకులు కె.శ్రీనివాసరావు, చుక్కా యానాదులు, పి.భువనేశ్వరి, జ్యోతి కుమారి, కౌలు రైతులు పాల్గొన్నారు.


కరపత్రాలు అందజేస్తున్న టిడిపి నాయకులు

ఇళ్ల కూల్చివేతలు సరికాదు

ప్రజాశక్తి - తాడేపల్లి :తాము అధికారంలోకి వస్తే అందరికీ ఇళ్ళు, ఇళ్ళస్థలాలు, పట్టాలు ఇస్తామని చెప్పిన వైసిపి ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న ఇళ్ళు కూల్చివేస్తుందని తక్షణమే దీన్ని ఉపసంహరించుకోవాలని గుంటూరు పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు జంగాల వెంకటేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఉండవల్లి టిడిపి అధ్యక్షులు గాదె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం బాదుడే బాదుడు కార్యక్రమాన్ని ఉండవల్లి అంబేద్కర్ నగర్‌లో నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేసి మాట్లాడారు. మంగళగిరి- విజయవాడ పాత జాతీయ రహదారిపై శర్మ దాబా దగ్గర నుండి నులకపేట వరకు గతంలో చిరువ్యాపారుల షాపులు, ఇళ్ళు కూల్చి ఏం సాధించారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, గుంటూరు పార్లమెంటు తెలుగు రైతు అధ్యక్షులు కళ్ళం రాజశేఖరరెడ్డి, రాష్ట్ర ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షులు దొప్పలపూడి జ్యోతిబసు, కె.రమేష్, వి.శంకర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యశాల ప్రారంభం

ప్రజాశక్తి -తాడేపల్లి



సీతానగరంలోని విజయ కీలాద్రి కొండ దిగువన త్రిదండి చినజీయర్‌స్వామి మంగళ శాసనాలతో శనివారం ఆయుర్వేద వైద్యశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆశ్రమ నిర్వాహకులు పురానం వెంకటాచార్యులు మాట్లాడుతూ తాడేపల్లి ప్రాంతంలో ఉన్న ప్రజలు ఈ వైద్యశాలను వినియోగించుకోవాలని కోరారు. నిష్ణాతులైన డాక్టర్లు అన్ని రకాల వ్యాధులకు నాణ్యతతో కూడిన ఆయుర్వేద మందులు అందిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

వంట గ్యాస్ వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి -తెనాలిరూరల్

వంట గ్యాస్ వినియోగంపై వినియోగదారులకు పట్టణానికి చెందిన అడగండి చెబుతాం చర్చా వేదిక ఆధ్వర్యంలో రత్నా ఫార్చ్యూన్ కల్యాణ మండపంలో శనివారం గ్యాస్ ఏజన్సీల నిర్వాహకులు అవగాహన కల్పించారు. తెనాలి గ్యాస్ ఏజన్సీ నిర్వాహకులు వి.వెంకటరమణ మాట్లాడుతూ గ్యాస్ డెలివరీ సమయంలో వినియోగదారులు తూకం వేయించుకోవాలని, లీకేజిని కూడా పరిశీలించాలన్నారు. ఎన్.రాంబాబు, ఎం.సత్యనారాయణ, మహ్మద్ గౌస్‌భాషా, సురేష్ నాయకులు పాల్గొన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న చైర్మన్ దేవానంద్

గ్రంథాలయ భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపండి

ప్రజాశక్తి -తెనాలి

మండల పరిధిలోని సంగం జాగర్లమూడిలోని శాఖా గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసరెడ్డి శనివారం తనిఖీ చేశారు. గ్రంథాలయ రికార్డులను, వసతులను పాఠకులకు ఉన్న వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా దేవానంద్ మాట్లాడుతూ గ్రంథాలయ భవనం నిర్మితమై దాదాపు 83 ఏళ్లు దాటిందని, శిథిలావస్థకు చేరిందన్నారు. ఉద్యోగులకు, పాఠకులకు అసౌకర్యంగా ఉన్న నేపథ్యంతో నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాల్సిందిగా గ్రందథాలయాధికారి జె.వెంకటేశ్వర్లును ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు.


మాట్లాడుతున్న ఐదవ అదనపు సివిల్ జడ్జి బుజ్జి

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి- మేడికొండూరు

క్షక్షిదారులు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఐదవ అదనపు సివిల్ జడ్జి పొన్నూరు బుజ్జి తెలిపారు. శణివారం మేడికొండూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో జాతీయ లోక్ అదాలత్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్జి బుజ్జి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆడపిల్లల పట్ల గౌరవపదంగా ఉండే పద్ధతులను నేర్పాలని తెలిపారు. అదేవిధంగా మంచి చెడుల పై అవగాహన నేర్పాలని ఉన్నారు. ఏదైనా కేసు నమోదు అయినప్పుడు లాయర్‌ను పెట్టుకునే స్తోమత లేని వారు లీగల్ సర్వే అథారిటీనీ ఆశ్రయిస్తే వారికి ఉచితంగా లాయర్‌ను ఏర్పాటు చేస్తారని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. న్యాయ సంబంధిత విషయాలపై అవగాహన కల్పించారు.ఈ నెల 12న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని రాజీ అనే రాజమార్గంలోకి రాజీకి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడికొండూరు సీఐ హుస్సేన్, గ్రామ పోలీసులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.


బాదుడే బాదుడు కార్యక్రమంలో టిడిపి నాయకులు

వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

ప్రజాశక్తి -మంగళగిరి

పట్టణంలో టిడిపి ఆధ్వర్యంలో శనివారం బాదుడే బాదుడు కార్యక్రమం జరిగింది. పదో వార్డులో జరిగిన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, నియోజవర్గ బిసి సెల్ నాయకులు వాకా మాధవరావులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జి ధనుంజయరావు, షేక్ రియాజ్, షేక్ నజీర్, గోవాడ దుర్గారావు, ఆరుద్ర భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టేబుల్ టెన్నిస్‌లో ఆర్‌విఆర్ విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదం చేస్తాయని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. గుంటూరు, ప్రభుత్వ మహిళా కళాశాలలో నిర్వహించిన ఏఎన్‌యు అంతర్ కళాశాలల ఉమెన్స్ టేబుల్ టెన్నిస్ పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి ట్రోఫి గెలుచుకున్నారని కళాశాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ తెలిపారు. పోటీల్లో గెలిచి, ఇఇఇ విద్యార్థి శ్రీనిధి, డేటా సైన్స్ విద్యార్థిని బ్లెస్సీ వర్సిటీ జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. శనివారం ఆయా విద్యార్థులను కళాశాల సెక్రెటరీ గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణ ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, పిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.గౌరీశంకర్ తదితరులు అభినందించారు.



విద్యార్థినులను అభినందిస్తున్న కళాశాల సెక్రెటరీ, ప్రిన్సిపాల్ తదితరులు

కిట్స్‌లో మొబైల్ అప్లికేషన్ వర్క్‌షాప్

ప్రజాశక్తి-గుంటూరు: కిట్స్ ఇంజినీరింగ్ కాలేజి, సిఎస్‌డి విభాగంలో బ్రైనోవిజన్ ప్రైవేటు లిమిటెడ్ హైదరాబాద్ వారు వారం రోజులపాటు మొబైల్ అప్లికేషన్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా మొబైల్ అప్లికేషన్లు ఎలా డెవలప్ చేయాలి, అనే అంశంపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ ఆధునిక ఆవిష్కరణల ద్వారానే మేధస్సుని పెంచుకోవచ్చుని, యాప్స్ డెవలప్‌మెంట్‌తోపాటు, పేటెంట్స్ కూడా అప్లై చేయాలని కోరారు.



కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ కోయి శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు పాల్గొన్నారు.

సర్కిల్ ఆఫీసును సందర్శించిన ట్రైనీ కలెక్టర్ శర్మ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని జిఎంసి సర్కిల్ ఆఫీస్‌ని అసిస్టెంట్(ట్రైనీ) కలెక్టర్ శివ నారాయణ శర్మ శనివారం సందర్శించారు. ఆఫీస్‌లోని రెవెన్యూ, మలేరియా, ఇంజినీరింగ్ విభాగాలను, క్యాష్ కౌంటర్‌ను పరిశీలించారు.జిఎంసి ఆస్తి పన్నుల విధానం, వసూళ్ల వివరాలను రెవెన్యూ అధికారి ఎస్.ఎన్.ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్‌కు వివరించారు. సర్కిల్ ఆఫీస్ పరిధిలోని వార్డు సచివాలయాల సంఖ్య, పనితీరు గురించి శర్మ అడిగారు. అనంతరం కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు కృష్ణ నగర్‌లో నగరపాలక సంస్థ నుండి అనుమతి తీసుకున్న ప్లాన్‌కి భిన్నంగా నిర్మాణం చేసిన భవనానికి ఇచ్చిన నోటీసులను, సదరు భవనాన్ని పరిశీలించి, కొలతలు తనిఖీ చేసి ఎంత మేర నిబంధనలు మీరినది తదితర అంశాలను పరిశీలించారు.

నిరాడంబరంగా డాక్టర్ నరేంద్రరెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు : ప్రముఖ కీళ్ల మార్పిడి నిపుణులు, సాయి భాస్కర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి జన్మదిన వేడుకలను శనివారం హాస్పిటల్ సిబ్బంది, వైద్యులు నిరాడంబరంగా నిర్వహించారు. స్థానిక అరండల్‌పేటలోని సాయి భాస్కర హాస్పిటల్లో కుటుంబ సభ్యులు, రోగులు, వైద్యులు, సిబ్బంది మధ్య నరేంద్రరెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం ఆసుపత్రి సిబ్బంది ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని బిఎంఆర్ గ్రూప్ ఛైర్మన్ బూసిరెడ్డి మల్లేశ్వర రెడ్డి, తన కుమార్తె ఉన్నతితో కలిసి ప్రారంభించారు. ఇటీవల విజయవాడలో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన వి.విజయలక్ష్మి కుటుంబానికి రెండు నెలలకు సరిపడా సరుకులు, రూ.20వేల నగదు నరేంద్రరెడ్డి అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేంద్రరెడ్డి మాట్లాడుతూ లక్షల రూపాయాలు ఖర్చయ్యే తుంటి మార్పిడి శస్త్ర చికిత్సను అరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు ఆరోగ్యశ్రీ పథకంలోకి తెచ్చినందుకు సిఎం జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించటానికి తాను ఎప్పుడూ ముందు ఉంటానని, అందులో భాగంగానే సర్వజన ఆసుపత్రిలో మోకీలు మార్పిడి శస్త్ర చికిత్సలకు అవసరమైన ఇంప్లాంట్స్‌ను అందచేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో బూసిరెడ్డి దీప్తిరెడ్డి, వైద్యులు యరగూటి సాంబశివారెడ్డి, మర్రెడ్డి శివారెడ్డి, కె.శ్రీనివాస్, కిరణ్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొని నరేంద్ర రెడ్డిని పూల బొకేలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.



కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేస్తున్న నరేంద్రరెడ్డి



మలినేనిలో విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం

ప్రజాశక్తి-గుంటూరు : పుల్లడిగుంటలోని మలినేని మహిళా ఇంజినీరింగ్ కాలేజి ప్రాంగణంలో బి.టెక్, పాలిటెక్నిక్ విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జోసఫ్ కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్ ఫర్ ఉమెన్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.స్వరూపరాణి, ఆర్‌కె అపెక్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కమ్యూనికేషన్ స్కిల్స్ డైరెక్టర్ ఎ.రవికాంత్ విద్యార్థులకు ప్రొఫెషనల్ స్కిల్స్ ఫర్ కెరీర్ డెవలప్‌మెంట్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో సాఫ్ట్ స్కిల్స్, పాజిటివ్ యాటిట్యూడ్, టీం వర్క్, ఎంథూసియాసం అనే అంశాలపై ప్రసంగించారు. విద్యార్థులు తమ జీవితంలో వచ్చే ఒడిదుడుకులను ఎదుర్కొని విజయాలను ఎలా చేరుకోవాలో వివరించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్లు, అకడమిక్ అడ్వైజర్ కిషోర్‌బాబు, కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జెట్టి అప్పారావు, డాక్టర్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.